# పట్టు వదలకుండా చివరి వరకు పోరాడితే విజయం సాధించవచ్చు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- టెన్నిస్ క్రీడ మనిషిలోని నైపుణ్యతను, క్రీడాస్ఫూర్తిని చాటుతుంది
- ఆల్ ఇండియా ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ను టాస్ వేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

7లో




సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




ఆదివారం 23, ఫిబ్రవరి 2025 8 పేజీలు



# అకాల వర్షంతో మిర్చి రైతుకు కష్టాలు

- పంట దిగుబడి తగ్గడం,మద్దతు ధర లేక మిర్చిరైతు దిగాలు
- చెడగొట్టు వానలతో రైతులకు ఇబ్బందులు
- పరదాలు కప్పి కల్లాల్లో పంటను కాపాడుకుంటున్న రైతులు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండలంలో శనివారం కురిసిన అకాల వర్షం మిర్చి రైతులను మరింత ఆందోళనకు గురిచేస్తుంది. ఆరుగాలం కష్టపడి పండించిన మిర్చి పంట తీరా రైతుల చేతికందే సమయంలో అకాల వర్షంతొ రైతులు ఇబ్బందిని ఎదుర్కొంటున్నారు. కొన్నిచోట్ల కల్లాల్లో ఎండిన మిర్చి విక్రయించేందుకు సిద్ధంగా ఉంది. ఈ సమయంలో వర్షం పడటంతో రైతులు పంటను కాపాడుకునేందుకు టార్పలిన్ పట్టాలు,పరదాలు కప్పి ఉంచారు. మండల పరిధిలోని రైతులు గత సంవత్సరం కంటే ఈ ఏడాది మిర్చి పంటను అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. మొక్క దశ నుంచే మిర్చి పంటకు అధిక తెగుళ్లు సోకి పెట్టుబడి ఖర్చు బాగా పెరిగింది. రైతులు పెట్టుబడి వ్యయానికి ఓర్చి మిర్చిని సాగుచేసి పండించినా ఆశించిన స్థాయిలో దిగుబడి రాలేదు. 2వ పేజీలో...




## ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు

రాష్ట్ర,జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో నిరంతర పర్యవేక్షణ

లింగాల క్రాస్ రోడ్డు చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

**కామేపల్లి, సూర్య మేజర్ న్యూస్ :** ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు. కామేపల్లి మండలం లింగాల క్రాస్ రోడ్డు చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ శనివారం సందర్శించి తనిఖీ చేశారు. నిబంధనలు విరుద్ధంగా జరిగే ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. 2లో



## పోలీస్ కుటుంబ సభ్యులకు ఉచిత కంటి వైద్య శిబిరం

ట్రైనీ ఐపీఎస్ రిత్విక్ సాయి

2లో

## రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు రావద్దు

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




4లో




## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోండి

- ఇసుక అక్రమ రవాణా చేస్తే కేసులు పెట్టండి
- సైబర్ నేరాల బాధితులకు అండగా ఉండాలి
- నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-** శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ చట్టాన్ని చేతుల్లో తీసుకునే వారిపై కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశించారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం జరిగేలా చేయాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. 2లో

# అకాల వర్షంతో మిర్చి రైతుకు కష్టాలు

మొదటి పేజీ తరువాయి

పంట దిగుబడి తగ్గినా పండించిన పంటకు మద్దతు ధర లభిస్తుందన్న ఆశతో ఉన్న రైతుకు మిర్చి మార్కెట్ లో కూడా చుక్కెదురైంది. రూ 12 వేల నుంచి 14 వేలకు మించి మార్కెట్లో ధర పలకడం లేదు. ఏం చేయాలో దిక్కు తోచని పరిస్థితిలో ఉన్న రైతులకు మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా అకాల చెడగొట్టు వాన తోడయ్యింది.కొద్ది గొప్ప పండిన పంటను అమ్ముకుందామనే సమయంలో అకాల వర్షం రావడంతో రైతులు దిగాలు పడుతున్నారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి ఎండవానకు ఎదురొడ్డి పండించిన పంట కళ్ళముందే తడుస్తుంటే ఏంచెయ్యాలో దిక్కుతోచని పరిస్థితిలో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట తడిసిపోకుండా కాపాడుకుంటున్నారు.ప్రభుత్వాలు ఎండు మిర్చి కి మద్దతు ధర ప్రకటించాలని, తద్వారా రైతుకు కొంత మేలు జరిగే అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి

వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా పెంచాలని సూచించారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారుల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా పెట్టి పూర్తిస్థాయిలో నిర్మూలించాలని సూచించారు. జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్దానం, అలాంటి ఉల్లంఘన మరియు అక్రమాలపై కేసులు నమోదు చేయాలని అన్నారు.

# పోలీస్ కుటుంబ సభ్యులకు ఉచిత కంటి వైద్య శిబిరం



**మధిర సూర్య మేజర్ న్యూస్ :** మధిర సర్కిల్ పరిధిలో ఉన్న పోలీసు కుటుంబ సభ్యులందరూ సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రైనీ ఐపీఎస్ అధికారి రిత్విక్ సాయి కోరారు. శనివారం మధిర సీఐ కార్యాలయంలో ఖమ్మం కు చెందిన శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పటల్ వారి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బందికి ఉచితంగా ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఐపీఎస్ మాట్లాడుతూ పోలీసులు నిరంతరం ప్రజలకు సేవలందిస్తూ ఆరోగ్యం విషయాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మధిర సీఐ సర్కిల్ పరిధిలో ఉన్న పోలీస్ కుటుంబ సభ్యులందరికీ ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ మధు బోనకల్ ఎస్సై మధుబాబు సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కంటి రుగ్మతలపై అవగాహన సదస్సు

### ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రిలో విద్యార్థులకు తగుమారీచనలు

### పాల్గొన్న పీడియాట్రిక్ కన్సల్టెంట్ డాక్టర్ దివ్య నటరాజన్







**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** విద్యార్థుల్లో ఏర్పడు కంటి రుగ్మతల పట్ల నవభారత్ లోని ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రి లో జూరుపాడు మండలం పాపకుల్లు హై స్కూల్‌కు చెందిన విద్యార్థులకు 6వగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సదస్సుకు హైదరాబాద్ ఎల్.వి.ప్రసాద్ కంటి ఆసుపత్రికి చెందిన ప్రముఖ పీడియాట్రిక్ ఆప్తాల మిస్ట్ వైద్యురాలు డాక్టర్ దివ్య నటరాజన్ హాజరై విద్యారులకు అవగాహనకల్పించారు. ముఖ్యంగా విద్యార్థులు వీలైనంత వరకు సెల్ ఫోన్ వాడొద్దని, తగు తారీరక వ్యాయామంతో పాటు, క్రీడలలో ఎక్కువగా పాల్గొనాలని, బలవర్ధకమైన పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు.కంటి చూపులో, అక్ష చదువు కునేప్పుడు, అక్షరాలు తేడాగా కనిపిస్తే వెంటనే కంటి వైద్యాలను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అడ్మినిస్టేటివ్ అధికారి దేవి చందర్ రావు , సాయి, పాఠశాల హెచ్ ఎం . మీరాసాహిజ్, ఉపాధ్యాయులు,ఆసుపత్రి సిబ్బంది, 150 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోండి



మొదటి పేజీ తరువాయి

నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.వ్జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజల్లో అవగాహన కల్పించి, తమ తమ నివాస ప్రాంతాల్లో, వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి, బాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకు సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి, జిల్లాలోని సిఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యారంగంలో మార్పుకోసం ఎమ్మెల్సీగా పులి సర్వోత్తమ రెడ్డిని గెలిపించాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్రంలో జరగబోయే ఏంఎల్సి ఎన్నికల్లో నల్గొండ, వరంగల్ ,ఖమ్మం ఉపాధ్యాయ ఎంఎల్ సి అభ్యర్థి పులి.సర్వోత్తమ రెడ్డి కి మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించాలని టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వి.హాధిరామ్ శనివారం తెలిపారు.శనివారం టేకులపల్లి మండలంలో ఇంటింటా ప్రచారంలో మాట్లాడారు.గత తెలంగాణ ప్రభుత్వం ఉపాధ్యాయులకు హామీలు ఇచ్చి, 10 సంవత్సరాల కాలంలో ఉపాధ్యాయులకు, చేసినది ఏమీలేదని , కనీసం ఉద్యోగి దాచుకున్న జిపిఎఫ్ సొమ్ము, పిల్లల పెండ్లీలకు, పై చదువులకు ,ఇల్లు కట్టుకోవడానికి,లోన్ పెడితే సంవత్సరం అయినా ,రాని పరిస్థితిని ఉందన్నారు. 5 డిఎ లు పెండింగ్ లో ఉన్న రాష్ట్రం, భారతదేశంలో ఏది లేదని, అది తెలంగాణ రాష్ట్రం అని తెలియజేశారు. రిటైర్డ్ ఉద్యోగి సంవత్సరం అయినా బెనిఫిట్ పొందక, కోర్టుకు వెళ్లి ,కేసు వేసిన పరిస్థితి ఏర్పడిందని, ఈ ప్రభుత్వం 6 గ్యారంటీలు, 60 హామీలు, ఇచ్చి 6 నెలల్లోనే ఉద్యోగ ,ఉపాధ్యాయులకు పీఆర్సీ ఇస్తానని, ఇప్పటివరకు పీఆర్సీ కమిషన్ ,కూడా ఏర్పాటు చేయటం లేదన్నారు. 317 జివో ఉపాధ్యాయులకు న్యాయం చేయలేదని ,కాంట్రాక్ట్ ఉద్యోగులకు కనీసం బేసిక్ పే ,ఇవ్వకుండా మోసం చేశారని ,బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కాంట్రాక్ట్ ఉద్యోగులకు బేసిక్ పే చేశారన్నారు .రాష్ట్ర ప్రభుత్వం కూడా రెగ్యులర్ చేస్తామని, ప్రపోజల్స్ కేంద్రానికి పంపిస్తే, కేంద్రం వాటా 60% కొత్త బేసిక్ పే ఇవ్వడానికి రెడీగా ఉన్నదని తెలియజేశారు.రాష్ట్రంలో గట్టి ప్రతిపక్షం బీజేపీ, సమగ్ర శిక్షా ఉద్యోగులు నెల రోజులు సమ్మె చేసిన ఫలితం లేదని ,ఇప్పటికైనా ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్ ఉపాధ్యాయులు, కేజీబీవీ, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు ఆలోచించి, ఉపాధ్యాయ ఎంఎల్ సి పులి సర్వోత్తమ రెడ్డి కి మొదటి ప్రధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో తపస్ ఉపాధ్యాయ సంఘం గౌరవ అధ్యక్షులు పార్థసారథి ,జిల్లా అధ్యక్షులు డి సురేష్, బీజేపీ మండల అధ్యక్షులు తేజవత శంభు తదితరులు పాల్గొన్నారు.

# 50 ఆకుల తునికాకు కట్టకు రూ.6లు చెల్లించాలి

### సకాలంలో టెండర్లు పిలిచి ప్రూనింగ్ పనులు చేపట్టాలి

### తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘంజిల్లా అధ్యక్షులు వీసంశెట్టి పూర్ణచంద్రరావు



**పాల్వంచరూరల్,సూర్య (మేజర్ న్యూస్)–** మాల్లారం ఎస్టి గుంపు ఉలవనూరు లక్ష్మీదేవిపల్లి అడ్డా రోడ్డు సిపిఐ గ్రామ శాఖ మహాసభలు వజ్జా వాసు అధ్యక్షతన జరిగినవి ఈ మాసభకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు, సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2025 సీజన్లో తునికాకు సేకరణ కాంట్రాక్టర్లును ఆహ్వానించి టెండర్లు పిలిచి వెంటనే ప్రూనింగ్ పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులు గిరిజన పేద గిరిజనేతర్లు, వ్యవసాయ సీజన్ తర్వాత రెండవ పంటగా భావిస్తున్న తునికి ఆకు సేకరణ 50 ఆకుల కట్టకి 6. రూపాయలు చెల్లించాలని, గతంలో పెండింగ్లో ఉన్న బోనస్ పైసలు ఆకు సేకరణ కన్నా ముందే వారికి చెల్లించాలని, 14 జిల్లాల్లో లక్షలాది మంది జీవనోపాధి తునికాకు సేకరణ అని వారికి పని సమయంలో ప్రమాదం జరిగితే రూ 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు నిమ్మల రాంబాబు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేములపల్లి శ్రీనివాసరావు, నిట్ట అమృతరావ్, వజ్జా వాసు, మహమ్మద్ పాషా, మహంకాళి తిరుపతిరావు, గుగులోత్ బద్య నాయక్, మహిళా సమాఖ్య నాయకురాలు కోరెం స్వర్ణలత, వాసం చుక్కమ్మ, సారమ్మా తదితరులు పాల్గొన్నారు.అనంతరం నూతన కమిటీని ఎన్నిక చేసారు లక్ష్మీదేవి పల్లి శాఖ కార్యదర్శిగా వాసం కన్నయ్య, సహాయ కార్యదర్శిగా ఎండి పాషా, మల్లారం శాఖ కార్యదర్శిగా మాడే గణేష్, సహాయ కార్యదర్శిగా మాడే దూలయం, మరొక 21 మంది నూతన కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం కవి సమ్మేళన కార్యక్రమం



**భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్) –** అంతర్జాతీయ మాతృ భాష దినోత్సవం సందర్భంగా కవి సమ్మేళనం భద్రాచలం స్థానిక గ్రంథాలయంలో నిర్వహించారు. స్థానిక కవులు మాతృ భాష విశి ష్టత తెలుగు గొప్పదనం తెలుగు రచనలు గురించి ప్రసంగించారు. కార్యక్రమానికి సభాధ్యక్షులు గా నాగ లక్ష్మీ సెక్రటరీ ముఖ్య అతిధులుగా హరిత మిత్ర లయన్ డాక్టర్ గోళ్ల భూపతి రావు, ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ , జెట్టి లలిత హాజరైయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ గాళ్ళ భూపతి రావు మాట్లాడుతూ తెలుగు రచనలు తెలుగు భాష దినోత్సవం గిడుగు రామ మూర్తి సేవలు తెలుగు తీయదనం గురించిఅయన ప్రసంగించారు. కవుల కవితలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం లో జాని గ్రంథాలయ పాలకులు, విజయ గోపాల్, రాళ్ళబండి రాజు, నాగేంద్ర ప్రసాద్,ఉమ, సోమశేఖర్, రామరాజు, లాయర్ వైదుల వేంకటేశ్వర్లు, కోటేశ్ రావ , జె. మూర్తి, ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 25 వ తేదీన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం

### క్యాంప్ చైర్మన్ దారా యుగంధర్..



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** ఈనెల 25వ తేదీన లయన్ కంటి ఆసుపత్రి వైరా వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట వారు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసారని లయన్స్ క్లబ్ క్యాంప్ చైర్మన్ ధారా యుగంధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట వారు నిర్వహించబోయే ఉచిత కంటి వైద్య శిబిరంలో సంపూర్ణ కంటి వైద్య పరీక్షలు చేసి అర్హులైన పేదలకు అతి తక్కువ ఖర్చుతో కంటి ఆపరేషన్ లు చేయబడతాయని తెలిపారు. ఈ క్రమంలోనే అతి తక్కువ ధరలకు కళ్లద్దాలను క్లబ్ ద్వారా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ దిశలోనే కంటి పరీక్షలు చేయించుకునే వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ లను వెంట తెచ్చుకోవాలని తెలిపారు. లయన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు పర్యవేక్షణలో నిర్వహించబోయే ఉచిత కంటి వైద్య శిబిరానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## వీరారెడ్డికి భౌతిక కాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కూనంనేని



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని మొండికుంట గ్రామం చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు తిప్పారెడ్డి వీరారెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. ఆయన భౌతిక కాయానికి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏడు దశాబ్దల పాటు భారత కమ్యూనిస్టు పార్టీలో ఉద్యమకారుడుగా, ముఖ్య నాయకుడిగా కీలక పాత్ర పోషించాడని ఆయన మరణం పార్టీకి తీరని లోటుని ఆయన అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి షబ్బీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు కమటంవెంకటేశ్వరరావు, పార్టీ మండల నాయకులు తదితరులు ఉన్నారు.

## జగన్నాథపురం పాఠశాలలో కవలల దినోత్సవం



**పాల్వంచ రూరల్, సూర్య(మేజర్ న్యూస్)–** ప్రపంచ కవలల దినోత్సవం సందర్భంగా పాల్వంచ మండలంలోని జగన్నాథపురం ప్రాథమిక పాఠశాలలో శనివారం కళల కవలల దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల హెడ్ మాస్టర్ చెల్లూరి రమాదేవి కూడా కవలగా జన్మించడంతో ఆ పాఠశాలలోని ముగ్గురు కవల పిల్లలతో కలిసి కవలల దినోత్సవం జరుపుకున్నారు. పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న జాటోత్ ప్రవళిక, ప్రణీత, 3వ తరగతి చదువుతున్న కందుకూరి రుష్మంత్, రేవంత్, మాలోత్ చరణ్, చరణ్ రాజ్, లతో కలిసి హెడ్మాస్టర్ రమాదేవి కేకులు కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు, చాక్లెట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భానోత్ శ్రీనివాస్, వై.వెంకటేశ్వర్లు, సుజాత విద్యార్థుల తల్లిదండ్రులు శిరీష,నజీమా,మహాలక్ష్మి,వెంకటమ్మ, మణికుమారి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్‌న్యూస్) –** ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సిబ్బందికి సూచించారు. శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఫిబ్రవరి 27న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పిఓ, ఏపీఓలకు రెండో విడత శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల్లో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సిబ్బందికి పోలింగ్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎన్నికల ముందు రోజే సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకొని అక్కడ తమకి కేటాయించిన పోలింగ్ కేంద్రానికి సంబంధించిన ఓటర్ల జాబితా, బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు,ఎలక్షన్ సామాగ్రి అన్ని పరిశీలించుకోవాలని అన్నారు. ఫిబ్రవరి 26వ తేదీన ఉదయం కొత్తగూడెంలోని శ్రీరామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఉంటుందని, ఆరోజు అందరూ విధిగా సమయపాలన పాటించి మీకు సంబంధించినటువంటి పోలింగ్ సామాగ్రిని తీసుకొని కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు వెళ్లవలసిందిగా ఆదేశించారు. ఫిబ్రవరి 27 ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ఉంటుందని ఆయన తెలిపారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని తెలియజేయడం, క్రాస్ చెక్ చేసుకోవటం, నాలుగు గంటలకు ఆఖరి ఓటర్ ఓటు వేసిన తర్వాత బాక్సులు అన్నీ సీల్ చేసి నేరుగా నల్గొండ కలెక్టరేట్ కు అందజేయాలని తెలిపారు. పోలింగ్ అధికారులు అందరూ బాధ్యతగా ఎన్నికల విధులను ప్రశాంతమైన వాతావరణంలో రహస్య ఓటింగ్ పద్ధతిలో ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికలను నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపరింటెంట్ లు దార ప్రసాద్, రంగ ప్రసాద్, జిల్లా ఎన్నికల మాస్టర్ ట్రైనీ పూసపాటి సాయి కృష్ణ, కిరణ్ కుమార్, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏవో లంచాలు ఆశించే వ్యక్తి కాదు.. రైతుల పక్షపాతి,

### ఎసిబి దాడి పై అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలి

### మాజీ జెడ్పిటిసి సూది రెడ్డి సులక్షణ గోపిరెడ్డి




**అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వాపురం మండలం వ్యవసాయ శాఖ అధికారి సాయి శంతన్ కుమారు ను అన్యాయంగా బలి చేశారని మాజీ జెడ్పిటిసి సూది రెడ్డి సులక్షణ గోపిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొంతమంది వ్యాపారస్తులు, వారు చేస్తున్న అక్రమాలకు లొంగట్లేదని, సహకరించట్లేదని, కావాలని ఏసీబీ కేసులో అక్రమంగా ఇరికించారని దీనిపైన పూర్తి స్థాయిలో విచారణ జరిపి ఒక నిజాయితీపరుడైన అధికారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అశ్వాపురం మండలంలో గత ఆరు సంవత్సరాలుగా మండలంలో ఉన్న రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, పంటసాగుకు, కావలసినటువంటి సలహాలు సూచనలు ఇస్తూ రైతులకు 24 గంటలు అందుబాటులో ఉండి స్వయంగా పంట పొలాల సందర్శించి పలు సూచనలు చేస్తూ మండల ప్రజలకు అండగా ఉంటూ ,రైతుల మన్ననలు పొందారన్నారు.. ప్రతి గ్రామంలో కూడా రైతులకు ఎప్పటికప్పుడు రైతులతో సమావేశాలు, నిర్వహిస్తూ నూతన పద్ధతులు, నూతన వంగడాలపై నూతన సాగు, విధానం పై రైతులకు అవగాహన కల్పిస్తూ సమావేశాలు నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఏవో లంచాలు ఆశించే వ్యక్తి కాదని రైతుల పక్షపాతి అని ఈ విషయంపై ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి ఆ కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. లేని పక్షంలో రైతులతో కలిసి ఉద్యమిస్తామని ఆమె అన్నారు.

## అమరవీరుల స్మారక సంస్మరణ పైలాన్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కూనంనేని



**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలో చిక్కుడు గుంటలో భారత్ కమ్యూనిస్టు పార్టీ శతజయంతి ఉత్సవాలలో భాగంగా అమరవీరుల స్మారక సంస్మరణ పైలాన్ ఆవిష్కరణలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కమ్యూనిస్ట్ పార్టీ మినహా ఈ దేశంలో మరే పార్టీకి 100 సంవత్సరాల చరిత్ర లేదన్నారు. ఈ పార్టీ కోసం ఎంతోమంది పేదల కోసం పోరాడి అమరులయ్యారన్నారు, జీఎస్టీలో పేద వాళ్ళ వాటా ఎంత, కార్పొరేట్ వాటా ఎంత ఉంది, 97% ఉన్న పేదలకు ఉచిత పథకాలు ఇస్తే అవహేళన చేస్తున్నారని, వారి డబ్బుతో మూడు శాతం ఉన్న కార్పోరేట్ లు 15 లక్షల కోట్ల రాయితీలతో కులాసాగా ఉంటున్నారన్నారు. ఇవాళ బిసిలు కుల గణన ఆధారంగా రిజర్వేషన్ కావాలంటున్నారు. దానితోపాటు బీసీల నుండి ప్రభుత్వానికి ఎంత ఆదాయం వస్తుంది ఆ ఆదాయనికి తగ్గట్టుగా మీకు ఎంత రావాలని ప్రభుత్వాన్ని అడగాలి ఆ చైతన్యం బీసీల్లో రావాలన్నారు. ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం వాళ్ళు ఇచ్చిన హామీలు అమలు చేయడానికి ప్రయత్నించాలన్నారు, లేదా మీరు ఇచ్చిన హామీల్లో ఏవి అమలు పరుస్తారో ఏవీ అమలు పరచరు చెప్పాలన్నారు. ఇవాళ విద్యార్థులకు, కార్మికు లకు, పంచాయతీలకు రావాల్సిన బకాయిలు చాలా ఉన్నాయన్నారు, వీటి కోసం ఎక్కడైనా అప్పు తెచ్చి అయినా దఫ దఫాలుగా బకాయిలు తీర్చాలన్నారు, లేదా మీరు ఎంత మంచి పని చేసినా రూ 20 వేల కోట్లు రుణమాఫీ చేసిన, కొన్ని అంశాల వల్ల వాళ్లు తప్పు దోవ పడుతున్నారు. ఇది సరిదిద్దుకోవాలని హెచ్చరిస్తున్నామన్నారు. కరీంనగర్ ప్రాంతాల నుంచి గ్రాడ్యుయేషన్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫునుంచి పోటీ చేస్తున్న నరేందర్ రెడ్డి కి మద్దతిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిపిఐ పార్టీ చెల్లె కార్యదర్శి షబ్బీర్ పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, స రెడ్డిపుల్లారెడ్డి, పార్టీ మండల నాయకులు, ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు వీరారెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం



**అశ్వాపురం, సూర్య మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు తిప్పారెడ్డి వీరారెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. ఆయన పార్థివ దేహానికి స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. వీరారెడ్డి గత ఏడు దశాబ్దాలుగా సిపిఐ పార్టీలో కీలక పాత్ర పోషించి ఈ ప్రాంతంలో భూ పోరాటంలో ఆయన ఓ ఉద్యమ నాయకుడిగా పనిచేశాడని, ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిభకు పదును..!



**భద్రాచలం ఐటిడిఏ, సూర్య(మేజర్ న్యూస్)–** గిరిజన విద్యా సంస్థల్లో విద్యా ప్రమాణాల పెంపుదలకు రకరకాల ప్రయోగాలు చేస్తున్న భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఐఏఎస్ మరో నూతన విధానానికి శ్రీకారం చుట్టారు. ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో టెన్త్ చదువుతున్న గిరిజన బాల,బాలికలను విద్యలో మరింత ప్రోత్సహించి వారిని ఉన్నత రంగాల వైపు నడిపించేందుకు ఐటిడిఏ పిఓ ప్రతిభా ప్రోత్సాహక పరీక్ష నిర్వహిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 55 ఆశ్రమ పాఠశాలలు,12 గిరిజన గురుకులాలకు చెందిన 335 మంది టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులు ఆదివారం నిర్వహిస్తున్న ఈ ప్రతిభా ప్రోత్సాహక పరీక్షకు హాజరవుతున్నారు. ఇందుకోసం ఏజిహెచ్ఎస్ భద్రాచలం, ఏహెచ్ఎస్ పాల్వంచ, ఏజిహెచ్ఎస్ అంకంపాలెం, ఏ హెచ్ ఎస్ బుజ్జి గూడెం, ఏజీహెచ్ఎస్ ఖమ్మం తదితర ఐదు పరీక్ష కేంద్రాల్లో ప్రతిభా ప్రోత్సాహక పరీక్షను నిర్వహిస్తున్నారు. 150 మార్కులకు ఈ పరీక్ష ఉంటుంది. ఆరు సబ్జెక్టులలో ప్రతి సబ్జెక్టుకు 25 మార్కులు కేటాయిస్తున్నారు. ఆబ్జెక్టివ్ తరహాలో పరీక్ష విధానం ఉంటుంది. ఓఎంఆర్ షీట్ లలో ఆన్సర్లు బబ్లింగ్ చేయాలి

### ఐటీడీఏ పీవో రాహుల్ మరో వినూత్న ప్రయోగం :

భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్ ఐఏఎస్ ఇప్పటికే గిరిజన విద్యా సంస్థల్లో అనేక ప్రయోగాత్మక విద్యాసంవత్సరాలను చేపట్టారు.ఇవన్నీ దాదాపు సత్ఫలితాలను ఇచ్చాయని చెప్పవచ్చు. విద్య అభ్యసన ప్రక్రియలో ఉద్దీపనం,పుస్తకం బాల బాలికలకు అందుబాటులో తెచ్చి విద్యా ప్రమాణాల మెరుగుదలకు కృషి చేశారు.తెలుగు భాష, మాతృభాషపై పట్టు సాధించేందుకు అనేక టాలెంట్ పరీక్షలు నిర్వహించారు. తాజాగా కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం ద్వారా పిల్లల విద్యా పరిణితి, ఉద్యోగ ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించే పనికి పూనుకున్న విషయం విధితమే. ఈ క్రమంలో మరో వినూత్న ప్రయోగానికి పివో రాహుల్ శ్రీకారం చుట్టి గిరిజన విద్యా సంస్థల్లో టెన్త్‌లో టాపర్స్‌కు ఐటీడీఏ అండగా నిలిచే అంశాన్ని తెరపైకి తెచ్చారు. ఇందుకోసం పిఓ రాహుల్ కసరత్తులు చేశారు. పదవ తరగతి చదువుతున్న బాలబాలికలకు పరీక్ష పెట్టి వారిలో మెరుగైన పిల్లలను ప్రతి పాఠశాలకు ఐదుగురు చొప్పున ఎంపిక చేసి వారికి ప్రత్యేక తర్ఫీదు ఇప్పించారు. ఆశ్రమ పాఠశాలలు,గిరిజన గురుకులాల్లో 335 మంది బాలబాలికలను ఎంపిక చేసి ప్రతిభ ప్రోత్సాహక పరీక్షల్లో టాపర్స్‌ను గుర్తించి వారికి ప్రత్యేక ప్రోత్సాహకం అందజేసేందుకు పిఓ ప్లాన్ చేశారు. టెన్త్ తర్వాత పై చదువులోకి వారికి అండగా నిలవడమే కాకుండా కార్పొరేట్ కాలేజీల్లో సీట్లు ఇప్పించి వారిని మరింత ప్రోత్సహించేందుకు చర్యలు చేపడుతున్నారు. వీరికి ప్రత్యేక నగదు పురస్కారం, స్టడీ మెటీరియల్స్ కూడా అందించనున్నారు. వారు లక్ష్యాలను సాధించేంతవరకు ఐటీడీఏ అండగా నిలిచేలా పిఓ రాహుల్ ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇటువంటి ప్రతిభా ప్రోత్సాహక పరీక్ష భద్రాచలం ఐటిడిఏ చరిత్రలో ఇదే మొదటిది కావడం గమనార్హం. గిరి బిడ్డల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తున్న ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ రాహుల్‌ని ప్రత్యేకంగా అభినందించాల్సిందే.

- నేడు ప్రతిభ ప్రోత్సాహక పరీక్ష
- హాజరుకానున్న 335 మంది 'టెన్త్' గిరిబిడ్డలు
- ఓఎంఆర్ విధానంలో ఆన్సర్ షీట్
- పరీక్షలో టాపర్స్ కు ప్రత్యేక ప్రోత్సాహకాలు
- పిఓ రాహుల్ వినూత్న ప్రయోగం

# కెసిఆర్, జగదీశ్వర్ రెడ్డిల అహంకారపూరిత మాటలను మానుకోవాలి : ముద్రగడ వంశీ



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్డీఏ రూపంలో తెలంగాణ రాజకీయాల్లోకి వస్తున్నారని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చంద్రబాబు నాయుడు పై చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలపై ఇల్లందు నియోజకవర్గ టిడిపి కోఆర్డినేటర్ వంశీ మండిపడ్డారు. ఇల్లందు దేశం పార్టీ కార్యాల యంలో వంశీ మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అంటే కెసిఆర్ కు ఎందుకింతభయం అని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు ఆయన అనుచర గణాన్ని తెలంగాణలో కాళ్లు పెట్టనివ్వలేదని మాట్లాడటం, ప్రాంతాలపేరిటవైషమ్యాలను రెచ్చగొట్టి రాజకీయాల్లో స్వార్ధబుద్ధితోవ్యవహరించిన "కేసీఆర్" చంద్రబాబును విమర్శించడం ఆయన అవివేకానికి నిదర్శనం అని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి గల ఓ విజన్ కలిగిన నాయకుడని అన్నారు.ఆనాడు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ఎర్పాటుకు తెలుగుదేశం వైఖరి తెలుపాలంటే ,తెలంగాణ కు అనుకూలంగా టిడిపి లేఖ ఇవ్వలేదా ? అని ముద్రగడ ప్రశ్నించారు.రాష్ట్రం విడిపోయినా అన్నదమ్ముల వలె రెండు రాష్ట్రాల ప్రజలు కలిసి ఉండాలని చెప్పిన మహా నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు. కేసీఆర్ తను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ను ప్రగతి భవన్ కు ఆహ్వానించలేదా? అని ప్రశ్నించారు. కెసీఆర్ తాను టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా మార్చి ఇతర రాష్ట్రాల్లో తిరగోచ్చుగాని తెలంగాణ గడ్డ పై పుట్టిన తెలుగు దేశం ను తెలంగాణలో తిరగనివ్వమనే ధోరణితో మాట్లాడడం, చంద్రబాబు నాయుడు ని విమర్శించడం మానుకోవాలని ఆయన హెచ్చరించారు. 2009 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు దయతోటే కెసిఆర్, హరీష్ రావు,కేటీఆర్ గెలిచారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన తెలిపారు.ఆనాడు తెలుగుదేశం పార్టీ పొత్తు లేకుండా వాళ్ళు గెలిచేవారేనా న ని ఆయన ప్రశ్నించారు.? ఆనాడు చంద్రబాబునాయుడు తెలంగాణ ప్రాంతంలో చేసిన అభివృద్ధి ఆయన దూర దృష్టిని ప్రజలకు వివరిస్తూ మీరు ఓట్లు అడగలేద అని అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో మరల సెంటిమెంట్ ను రగిలించి లబ్ధి పోందాలని కెసిఆర్, కేటీఆర్,హరీష్ రావు లు మోసపు హామీలతో ప్రజలను మభ్య పెట్ట చూస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బడుగు బలహీన వర్గాలకు ఎంత మేలు జరిగిందో ఏ గ్రామానికి వెళ్ళిన ప్రజలు చెబుతారని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ కుట్రపూరిత విద్వేషాలతో మాట్లాడడం మానేయాలని అలా మాట్లాడితే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

# రంజాన్ మాసంలో ఎలాంటి ఇబ్బందులు రావద్దు :జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్





**కొత్తగూడెం కలెక్టరెట్, సూర్య(మేజర్‌న్యూస్)–** మార్చి 2వ తేదీ నుండి ప్రారంభమయ్యే రంజాన్ మాసం కు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. రంజాన్ మాసంలో చేయవలసిన ఏర్పాట్లపై శనివారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మైనారిటీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులు, ముస్లిం మత పెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మసీదుల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, మసీదుల ఆవరణలో పిచ్చి మొక్కలు, చెత్త ఎప్పటికప్పుడు పరిశు భ్రం చెయ్యాలని, మంచినీటి సరఫరా లో భాగంగా బావులు, ట్యాంకులు శుభ్రం చేసి బ్లీచింగ్ చెల్లించాలని పంచాయతీ అధికారులు ఆదేశించారు. రంజాన్ మాసంలో నిర్వహించే ప్రార్ధన సమయానికి అనుగుణంగా రెండు పూటలా త్రాగునీరు సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ప్రార్ధన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని, మసీదు పెద్దలకు ఆ ప్రాంతం లైన్మెన్ ఫోన్ నెంబర్ అందుబాటులో ఉంచాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు. వేసవిలో ఎండ భావం వల్ల ఇబ్బందులు కలక్కుండా ముందస్తు చర్యలు, పర్యవేక్షణ చేపట్టాలని వైద్యశాఖ అధికారులను ఆదేశించారు. ప్రార్ధన మందిరాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయవలసిందిగా పోలీస్ శాఖ అధికారులకు సూచించారు. రంజాన్ పర్వదినం రోజు సరిపడా పాలు అందుబాటులో ఉండే విధంగా విజయ డైరీ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయవలసిందిగా సిపిఓ సంజీవరావు ఆదేశించారు. జిల్లాలోని ఉన్న మసీదులు వాటి మత పెద్దల వివరాలను అందజేయాల్సిందిగా కలెక్టర్ కోరారు. రంజాన్ మాసం సందర్భంగా ప్రజలకు వస్తువులు కొనుగోలు చేయటానికి ఇబ్బందులు కలగకుండా ఎక్కువ సమయం దుకాణాలు తెరిచి ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ అధికారిని ఆదేశించారు. ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలందరూ ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, పోలీస్ శాఖ అధికారులు, కార్మిక శాఖ అధికారి, ఆర్ ఎం బి ఈఈ వెంకటేశ్వర్లు, విద్యుత్ శాఖ అధికారులు, ముస్లిం మత పెద్దలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నష్టపోయిన పంటలను పరిశీలించిన అధికారులు

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** శుక్రవారం సాయంత్రం గాలి వాన ప్రభావం కారణంగా బేతంపూడి, దాసుతండ, సిగ్యతండ మద్దిరాలతండ, బద్దుతండ కుంటల్ల చుక్కలబోడు గ్రామాలలో మొక్కజొన్న పంట పడిపోవడం జరిగింది. ప్రాథమిక అంచనా ప్రకారం 205 ఎకరాల్లో పంట పడిపోయినట్లు పరిశీలించి ,వ్యవసాయ శాఖకు పంపడం జరిగిందని తెలిపారు.ఈ



కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి. అన్నపూర్ణ, ఎఇఒ.శ్రావణి , రైతులు పాల్గొన్నారు.

# మార్గదర్శిని హైస్కూల్‌లో ఘనంగా ప్రపంచ స్కౌట్స్ , గైడ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### ప్ల కార్డులతో పట్టణంలో ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు.





**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** స్కౌట్స్, గైడ్స్ ఉద్యమ స్థాపకుడు రాబర్ట్ బాడెన్ పౌల్ జన్మదినంతోపాటు నేడు ప్రపంచ ఆలోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇల్లందు నియోజకవర్గ ప్రవేటు పాఠశాలల్లోనే మొట్టమొదటిసారిగా స్థానిక మార్గదర్శిని హై స్కూల్ లో స్కౌట్స్, గైడ్స్ యూనిట్ ను ప్రారంభిస్తున్నట్లు మార్గదర్శిని హై స్కూల్ డైరెక్టర్లు ఇల్లందు మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యాదగిరి రాంబాబు అరవపల్లి రాధాకృష్ణ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న స్కౌట్లు , గైడ్స్ తమ ఉమ్మడి నమ్మకాలను నిలుపుకోవడానికి, వారి విజయాలను ప్రతిబింబించటానికి వారి లక్ష్యాలకు కట్టుబడి ఉండటానికి ఈ దినోత్సవాన్ని ఒక వేదికగా చేసుకుంటారని తెలియజేశారు. స్కౌట్ అండ్ గైడ్స్లు లో ఒక ప్రతి ఒక్క విద్యార్థి శిక్షణ తీసుకోవాలని తద్వారా క్రమశిక్షణ, ఆరోగ్యం, దృఢత్వం, దేశభక్తిని కలిగి ఉంటారని తెలిపారు. స్కౌట్స్ అండ్ గైడ్స్‌తోపాటు ప్రపంచ ఆలోచన దినోత్సవం కూడా కలిసి రావడం ఎంతో ఆనందంగా ఉందని,ఈ దినోత్సవం మానవుల మధ్య ఐకమత్యం, సంఘీభావం, సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరికి గుర్తుచేస్తుందన్నారు. దీనిలో భాగంగానే మార్గదర్శిని హైస్కూల్ స్కౌట్స్, గైడ్స్ ప్రారంభించి తమ పాఠశాల నుండి ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలతో స్థానిక జగదాంబ సెంటర్ వరకు ఘనంగా ర్యాలీ నిర్వహించామన్నారు. మధ్యాహ్నము ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ వితరణ చేసినట్లు వారు తెలిపారు. ఏవీఎస్, రాధాకృష్ణులు స్కౌట్స్ గైడ్స్ ప్రారంభించుటకు చేసిన కృషిని, కార్యనిర్వాహణ ను అభినందిస్తూ భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో ముందుకు కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్గదర్శిని హై స్కూల్ ప్రిన్సిపాల్ ఏవీఎస్ రాధాకృష్ణ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్కౌట్ అండ్ గైడ్స్ జిల్లా సెక్రటరీ ఎం శ్రీనివాసరావు, పాఠశాల స్కౌట్స్ మాస్టర్ ఎస్. ఆర్. అజిత్ కుమార్, గైడ్స్ కెప్టెన్ జ్యోతి, పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సామినేని హరిప్రసాద్ పరామర్శించిన మాజీ మంత్రి అజయ్ పిఏ

ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-



మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ భార్య సామినేని నాగమణి శనివారం తెల్లవారు జామున గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తన వ్యక్తిగత కార్యదర్శి కిరణ్ ద్వారా తన సంతాపాన్ని తెలిపారు. మండల పరిధిలోని మేడిపల్లి గ్రామం హరిప్రసాద్ ఇంటికి వెళ్లిన కిరణ్ అజయ్ అనివార్య కారణాలవల్ల రాలేకపోయానని తన ప్రగాఢ సంతాపం తెలియజేయమన్నారని త్వరలోనే అజయ్ వచ్చి మాజీ ఎంపీపీనీ పరామర్శిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోట్ల ప్రసాద్, బిక్షం, బచ్చు విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నీలాద్రిలో మహాశివరాత్రి ఉత్సవ ఏర్పాట్ల పర్యవేక్షణ

### - పరిశీలించిన అడిషనల్ ఎస్పీ ప్రసాదరావు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....



నీలాద్రిశ్వర ఆలయ పరిసరాలను మహా రాత్రి మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను పోలీసు ఉన్నతాధికారులు శనివారం పరిశీలించారు. లా అండ్ ఆర్డర్ ఎస్పీ ప్రసాద్ రావు నీలాద్రిశ్వర ఆలయ పరిసరాలను, ఉత్సవ ఏర్పాట్లను పరివేక్షించారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పెనుబల్లి మండలం నీలాద్రిశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం నీలాద్రిశ్వర స్వామి జాతర ఏర్పాట్లను అడిషనల్ ఎస్పి ప్రసాద్ రావు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కల్లూరు ఏసిపి రఘు, సత్తుపల్లి రూరల్ సీఐ ముత్తిలింగం,ఎస్ఐ కె. వెంకటేష్ ఇబ్బంది పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాలు ఉన్నట్టా.. లేనట్టా..

### - ఎల్ హెచ్ పి ఎస్. జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్.

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...



పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర్ గ్రామంలో పెనుబల్లి మండల ఎల్ హెచ్ పి ఎస్ అధ్యక్షుడు గుగులోతు పండు నాయక్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి గుగులోతు కృష్ణ నాయక్, జిల్లా అధ్యక్షుడు ధర్మసోత్ దశరథ్ నాయక్, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పెనుబల్లి మండలం ఏజెన్సీ పరిధిలో ఉన్న ఇక్కడ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి ఏజెన్సీ చట్టాలను తూట్లు పొడుస్తూ ఇష్టానుసారంగా బిల్డింగ్లు కడుతూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ నాలుగైదు అపార్ట్మెంట్లకు పరిమితి ఇస్తున్నారని ఆరోపించారు. ఇక్కడ గిరిజననేతలు సిండికేట్ గా తయారై ఇష్ట రాజ్యాంగ వ్యవహరించి పర్మిషన్ లేని ఫెర్టిలైజర్ షాపులు కోట్లలో వ్యాపారం చేస్తున్నారని విమర్శించారు. అసలు ఈ ప్రాంతంలో ఏజెన్సీ ఉన్నట్టా లేనట్టా అర్థం కావట్లేదు అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల అధ్యక్షుడు బానోత్ నందు, కేలోతు.కృష్ణ నాయక్, నాగరాజు నాయక్, బద్రు నాయక్, గణేష్ నాయక్, ఐశ్వర్య భాయి, బాబు నాయక్, రాము నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టాలి

### -కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



స్థానిక సత్తుపల్లి పట్టణంలో కొత్తగూడెం ఏరియా ఐ.ఎన్.టి.యు.సి వైస్ ప్రెసిడెంట్ రజాక్ మరియు ఐ.ఎన్.టి.యు.సి బృందం సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీ సమస్యలను ఉద్యోగులని అడిగి తెలుసుకున్నారు.వారు మాట్లాడుతూ సత్తుపల్లిలో ఉద్యోగుల కుటుంబాలు నివసించుటకు సింగరేణి యాజమాన్యం సుమారు మూడు సంవత్సరాల క్రితం సింగరేణి క్వార్టర్స్ నిర్మించినప్పటికీ సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు కూడా కాలనీలో మౌలిక సదుపాయాలు యాజమాన్యం కల్పించలేదని తెలియజేశారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యంలో 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిలో సింగరేణిలో ఎక్కడ లేని విధంగా కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి నుండి సుమారు 13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ మౌలిక వసతులు లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు.సత్తుపల్లిలో సింగరేణి మొదలై 20 సంవత్సరాల గడ ˆస్తున్నప్పటికీ ఉద్యోగులకు కనీస మౌలిక వసతులు కల్పించకపో వడంపై కార్మికులు విచారం వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. సత్తుపల్లిలో జనరల్ మేనేజర్ కార్యాలయం ప్రారంభించకపోవడం వల్ల సత్తుపల్లి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలియజేశారు.పి.వి.ఎన్ కాలనీ మౌలిక వసతులు మెరుగుపరచాలని , ఉద్యోగుల సంక్షేమం విషయమై యాజమాన్యం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా కాలనీలో ఉద్యోగులు వివిధ శుభకార్యాల నిర్వహణ కోసం కమ్యూనిటీ హాల్ వెంటనే నిర్మించాలని , వాకింగ్ ట్రాక్ , కాలనీ కార్మిక వాడలలో లైటింగ్ , కాలనీ అటవీ ప్రాంతానికి దగ్గరలో ఉన్నందున కాలనీ ప్రహరీ చుట్టూ ఓవర్ హెడ్ లైటింగ్ , ఓపెన్ జిమ్ , సూపర్ బజార్ , కాలనీ నుండి ఉద్యోగులు డ్యూటీకి వెళ్లే మార్గంలో స్మశాన వాటిక ఉండడంవల్ల ఇబ్బంది పడుతున్నారని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని , కాలనీ సత్తుపల్లి పట్టణానికి శివారులో ఉండటంవల్ల ఉద్యోగుల కుటుంబాల భద్రత నిమిత్తం సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవరావు ( జి.ఎం చర్చల ప్రతినిధి ) గౌస్ ( బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ) , తీగల క్రాంతి కుమార్ ( బ్రాంచ్ సెక్రటరీ ) , సీతారామరాజు ( బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ )రామారావు ( ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి ) , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ , కిష్టారం ఓసి ) , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ సి.హెచ్.పి ) , జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ , ఐ వి రెడ్డి , చాంద్ , రఫీ , రామచందర్ , యాకూబ్ , మోహన్ , మురళి , నాగేందర్ , శ్రీధర్ , బాలకృష్ణ , రాము , ఉపేందర్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ప్రముఖ కోజెంట్ e - సర్వీసెస్ నిర్వహించిన ఆఫ్ కాంపస్ డ్రైవ్ లో 49 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

ఖమ్మం (సూర్య బ్యూరో):



ప్రముఖ సర్వీసెస్ సంస్థ కోజెంట్ e సర్వీసెస్ శనివారం యస్.బి.ఐ.టి లో నిర్వహించిన ఆఫ్ కాంపస్ ప్లేస్ మెంట్ డ్రైవ్ కు తమ కళాశాలకు చెందిన 49 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. యాక్సిస్ బ్యాంక్ కు అనుబంధంగా వర్చువల్ బ్యాంకర్ పోస్ట్ లకు , అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఎంపికవ్వడం తమకు గర్వకారణమని కృష్ణ తెలిపారు. తమ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణను అందించి వారి భవిష్యత్తుకు ఆలంబనగా ఉద్యోగ కల్పన చేకుర్చలనేదే తమ సంకల్పం అని వారు తెలిపారు.కంపెని HR మేనేజర్ ప్రబీష్ ఆధ్వర్యంలో వివిధ దశలలో నిర్వహించిన ఎంపికల పరీక్షలలో మొదట గ్రూప్ డిస్కషన్ చివరి హెచ్. ఆర్. రౌండ్లో 49 మంది విద్యార్థులు ఉద్యోగ అర్హత సాధించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులు తమ డిగ్రీ ముగిసిన వెంటనే యాక్సిస్ బ్యాంక్ బెంగుళూరులో రిపోర్ట్ చేయాలనీ నెలకు 21500 రూపాయలు ఆదాయం పొందుతారని వారు తెలిపారు.తమ కళాశాల విద్యార్థిలకు తమ డిగ్రీ చివరి సంవత్సరములోనే వర్చువల్ బ్యాంకర్ ఉద్యోగలకు ఎంపిక అవ్వడం తమ కళాశాలకు గర్వకాంˊణమని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్ వారి ఆధ్వర్యంలో వివిధ రంగాలలో ట్రైనింగ్ తోపాటు అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఎంపికవ్వడం ఎంతో ఆనంధదయకమని, ఇప్పటి వరకు ఈ విద్య సంవత్సరములో 323 ఉద్యోగాలు సాధించడం గర్వకారణమని దీనికి కృషి చేస్తున్న అధ్యాపక బృందానికి, తోడ్పాటునందిస్తున్న యాజమాన్యానికి ప్రత్యేక కృత్ఞతలు తెలియజేసారు. తదనంతర కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

సూర్య ప్రతినిధి, ఖమ్మం




సైబర్ క్రైమ్ డి.ఎస్.పి. సిహెచ్.ఆర్.వి. ఫణీందర్ ఆధ్వర్యం లో సైబర్ క్రైమ్ హెడ్ కానిస్టేబుల్ ఎం. ప్రసాద్, షి టీం కానిస్టే బుల్ యి. కిరణ్ కుమార్,సి సి ఎస్ కానిస్టేబుల్ D.నరసింహరావ్ సైబర్ నేరాలపై ,మహిళల పై జరిగే అఘాయిత్యాలపై మామిళ్ల గూడెం ప్రభుత్వం ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలపై జరిగే మోసాలు, మానవ అక్రమరవాణా మీద అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. దీనిలో భాగంగా క్రిప్టో/బిట్కాయిన్ మోసా లు,పిరమిడ్/ఎం ఎం ఎల్ ఎం మోసాలు,జంప్డ్ డిపాజిట్ మోసాలు, అప్రమత్తత సూచనలు,ఈ విధంగా తెలియజేశారు.మీకు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే క్రిప్టో పెట్టుబడి ఆహ్వానాలను విశ్వసించవద్దు. ఎటువంటి న్యాయమైన పెట్టుబడి ఖచ్చితమైన అధిక లాభాల హామీ ఇవ్వదు. నకిలీ ఎక్స్ఛేంజ్లు వాలెట్లు, మోసపూరిత ప్లాట్ఫారమ్లు డిపాజిట్ తీసుకున్న తర్వాత మాయమవుతాయి. పిరమిడ్ స్కీమ్లు, కొత్త పెట్టుబడిదారులను ఆకర్షించడానికి మోసగాళ్లు కమిషన్లు ఆఫర్ చేస్తారు. ఏదైనా సంస్థ మీ ప్రైవేట్ కీ లేదా వాలెట్ వివరాలను అడిగితే, అది మోసం. ముందు జాగ్రత్తలు గా నిజమైన సంస్థలను నిర్ధారించండి, నమ్మ దగిన మరియు పేరు ఉన్న క్రిప్టో ఎక్స్ఛేంజ్లలో మాత్రమే ట్రేడ్ చేయాలని గుర్తుంచుకోండి.టూ-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ ,హార్డ్వేర్ వాలెట్లను ఉపయోగించండి.అప్రమత్తంగా ఉండండి అని, డిజిటల్ అరెస్ట్, పెట్టుబడి మోసాలు, కొరియర్ మోసాలు, ఉద్యోగ మోసాలు, 1930, ఎన్.సి.ఆర్.పి పోర్టల్, గోల్డెన్ అవర్ యొక్క ప్రాముఖ్యత. గురించి తెలియజేసారు, ఎవరైన సైబర్ క్రైమ్ భారీ పడితే 1930 కాల్ లేదా డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సైబర్ క్రైమ్ గవర్నమెంట్ ఇన్ ద్వారా ఫిర్యాదు చేయండి అని తెలియజేసారు. ఈ కార్యక్రమములో వైస్ ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## యోగ విద్యను అందరికీ పరిచయం చేయడమే లక్ష్యం

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....




ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన యోగా గురువులందరూ కూడా తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు రవి కిషోర్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బ్రిజ్ భూషణ్ పురోహిత్, జనరల్ సెక్రెటరీ సత్యా రెడ్డిల ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి యోగా గురువులైన గుమలాపురం సత్యనారాయణని టి వై టి సి సి అధ్యక్షులుగా ప్రధాన కార్యదర్శిగా చింతకింద రామకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ గా చల్లగుళ్ల అప్పారావు లకు బాధ్యతలు అప్పగించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న యోగా ప్రొఫెషనల్ అందరినీ ఒక కూటమిగా ఏర్పాటు చేసి యోగ విద్యను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నంగా యోగ అనేది ప్రతి ఒక్కరికి పరిచయం చేయడం టి వై టి సి సి ప్రధాన ఉద్దేశమని తెలిపారు.

# ప్రతి మండలంలో రెండు పాఠశాలల్లో రీడింగ్ రూమ్స్ ఏర్పాటు చేయాలి....

## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

## -గ్రంథాలయ సంస్థ కార్యకలాపాలపై సమీక్ష చేసిన అదనపు కలెక్టర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రతి మండలంలో రెండు పాఠశాలల్లో రీడింగ్ రూమ్ లు ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, విద్యార్థులకు పుస్తక పఠనం పై ఆసక్తి కలిగేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రతి మండలంలో రెండు పాఠశాలలను ఎంపిక చేసి, రీడింగ్ రూమ్ ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రంథాలయ సంస్థకు రావాల్సిన సెస్ వసూలుపై దృష్టి పెట్టాలన్నారు. గ్రంథాలయాల మరమ్మత్తులు, అభివృద్ధి పై దృష్టి పెట్టాలన్నారు. నిధుల లేమి కారణంగా నిలిచిన పనులను అందుబాటులో ఉన్న నిధులతో పూర్తి చేయాలన్నారు. గ్రంథాలయం ద్వారా గత సంవత్సర నిధుల కేటాయింపు, ఖర్చు, రాబోయే సంవత్సరం నిధుల ప్రతిపాదనలు సమగ్రంగా అన్ని వివరాలతో రూపొందించి, సంస్థ సభ్యుల సమావేశం వచ్చే వారంలో ఏర్పాటుచేసి, సభ్యుల తీర్మానం పిదప ఆమోదానికి పంపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, జిల్లా గ్రంథాలయ సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి అర్జున్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నగరంలో చెరువుల ఆక్రమణలను వెంటనే తొలగించాలి

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా.శ్రీకాంత్, డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ లు డిమాండ్.**

**-సిపిఎం ఆధ్వర్యంలో ఖమ్మం ఆర్.డి.ఓ కి విన్నతి.**

**-ఆక్రమణలను తొలగించకపోతే ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతాం-సిపిఎం నేతల హెచ్చరిక.**



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం నియోజకవర్గం ప్రధానంగా ఖమ్మం నగరంలో లకారం, ధంసలాపురం,ఖనపురం,వెలుగుమట్ల,మల్లెమడుగుచెరువుల క్రమణలను తక్షణమే తొలగించి యఫ్. డి. యల్ బఫర్ జొన్లను నిర్ధరించాలని,అలాగే ఆక్రమించిన సంస్థల,వ్యక్తుల నిర్మాణాలను, కార్యక లాపాలను,తప్పుడు పాస్ పుస్తకలను తక్షణమే నిరోధించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా.శ్రీకాంత్, డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్ లు డిమాండ్ చేశారు.స్థానిక ఖమ్మం రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆర్.డి.ఓ కి నరసింహారావు గారికి విన్నతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మంలో అనేక సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్న చెరువులను కాపాడటంలో పాలకులు విఫలం చెందుతున్నారని,అనేక చెరువులను ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమించి నిర్మాణాలను చెప్పటారని ఫలితంగా చెరువుల విస్తీర్ణం తగ్గిపోతునాయన్ని వారు ఆవేదన వ్యక్తం చేశారు.వర్ష కాలంలో వర్షాలు,వరదలు వచ్చినప్పుడు తీవ్రమైన ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరుగుతుందని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు.అలాగే జి.ఓ నెం 58,59 లను అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులు,సంస్థలు ఆక్రమించిన మీరు నిర్ధారించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొవలని వారు కోరారు.అలాగే మున్నేరు కరకట్ట నిర్మాణంలో ఇళ్లు,భూములు కోల్పోతున్న వారికి ఆర్.ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలపై స్పందించిన ఆర్.డి.ఓ గారు మాట్లాడుతూ చెరువుల ఆక్రమణలపై చర్యలు నడుస్తున్నాయని,త్వరలోనే యఫ్.టీ.యల్ బఫర్ జోన్లను నిర్ధారించి ప్రజా ఉపయోగ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యం.ఏ.జబ్బార్, యస్. కే. మీరాసాహెబ్,ఖానాపురం హవేలీ కార్యదర్శి దొంగల.తిరుపతిరావు,త్రి టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీను,రఘునాథపాలెం మండల కార్యదర్శి యస్.నవీన్ రెడ్డి, వన్ టౌన్ కార్యదర్శి షేక్. నాగుల్ మీరా నాయకులు పడిగల. నాగేశ్వరరావు ,కుసుపూడి.మధు, తిపర్తి. వినోద్ గుమ్మడి.భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆత్మహత్యలకు నిలయాలుగా శ్రీ చైతన్య విద్యాసంస్థలు

**- అనుమతులను రద్దు చేయాలి**

**-యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**-వారిని తక్షణమే అరెస్టు చేయాలి, -పి డి ఎస్ యు డిమాండ్**







**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

పిడిఎస్యు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం ఖమ్మంలోని శ్రీ చైతన్య కళాశాల ఎదుట ఆందోళన నిర్వహించారు. జి మస్తాన్ (పి డి ఎస్ యు జిల్లా ప్రధాన జిల్లా కార్యదర్శి), భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఇరుప రాజేష్ పాల్గొని మాట్లాడారు. కళాశాల ముందు నిరసన వ్యక్తం చేస్తున్న పి డి ఎస్ యు నాయకులను అక్రమంగా అరెస్టు చేసి టూ టౌన్ పోలీస్ స్టేషన్కు తరలించడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. విద్యార్థుల ఆత్మహత్యలతో విద్యాసంస్థలను నడిపిస్తున్న శ్రీ చైతన్య యాజమాన్యం ఖబర్దార్, ర్యాంకుల పేరుతో విద్యార్థులను గంటల కొలది స్టడి హవర్స్ పెట్టీ శారీరకంగానూ, మానసికంగానూ విద్యార్థులను ఒత్తిళ్లకు గురిచేస్తూ వేధిస్తున్నారని అన్నారు. ర్యాంకులు ఉద్యోగాలు వస్తాయని ఆశతో తల్లిదండ్రులు శ్రీ చైతన్య కళాశాలలోకి పంపిస్తే, చట్టానికి విరుద్ధంగా విద్యాసంస్థలు నడిపిస్తూ లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ , విద్యార్థులను ఒత్తిళ్లకు గురి చేస్తూ వేధిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని అధిక ఫీజులు వసూలు చేస్తున్న, శ్రీ చైతన్య & ఎస్ ఆర్, నారాయణ లాంటి కార్పొరేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆత్మహత్యలన్నీ కూడా ముమ్మాటికి శ్రీ చైతన్య &కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న హత్యలే .శ్రీ చైతన్య విద్యాసంస్థలను గుర్తింపు రద్దు చేయాలని విద్యార్థుల ప్రాణాలను కాపాడాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని లేనిపక్షంలో పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు సాగర్ సంపత్ రవికుమార్ గాంధీ ఉదయ్ నవీన్ ఉదయ్ పాల్గొన్నారు.

# నేడు ఖమ్మంలో ఉదయసాహితి సమావేశం

**ఖమ్మం సూర్య కల్చరల్ న్యూస్**

ఉదయసాహితి, సాహిత్య వికాస వేదిక తెలంగాణ రాష్ట్ర సర్వ సభ్య సమావేశం ఈనెల 23 న ఆదివారం ఖమ్మం లోని బోడేపూడి విజ్ఞాన కేంద్రం లో నిర్వహించనున్నట్లు సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వురిమళ్ల సునంద శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. సంస్థ రాష్ట్రగౌరవ అధ్యక్షులు దాస్యం సేనాధిపతి, రాష్ట్ర అధ్యక్షులు శ్రీదాస్యం లక్ష్మయ్య, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొనే ఈ సమావేశం లో ఏడాది కార్య క్రమాల సమీక్షతో పాటు నూతన కార్యవర్గాల ఎంపిక ప్రకటన ఉంటుందని సునంద తెలియజేశారు.

**నేటి కవిత ఆత్మీయ సమ్మేళనం**

ఉదయసాహితి సంస్థ అంతర్జాల వేదికగా నిర్వహిస్తున్న నేటికవిత ఐదవ ఆత్మీయ సమ్మేళనం ఖమ్మం లోని బోడేపూడి విజ్ఞాన కేంద్రం లో ఈనెల 23 న నిర్వహిస్తున్నట్లు ఉదయసాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వురిమళ్ల సునంద తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నేటికవిత సమూహ సభ్యులు ఈ సమ్మేళనానికి హాజరువుతున్నారని సునంద తెలిపారు. అర్హులైన కవులకు కవితా భూషణ, కవితా విభూషణ, సహస్ర కవితా స్ఫూర్తి అవార్డులతో సత్కరించునున్నట్లు ఆమె తెలిపారు.

# మార్చి 10 లోపు పనులు పూర్తి చేయాలి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు మార్చి 10 కల్లా పూర్తి చేయాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండలం లోని కట్టుకాచారాం, అప్పలనరసింహాపురం గ్రామాలలో శనివారం పర్యటించారు.తొలుత ఈజీఎస్ ద్వారా చేపట్టిన పనులను పరిశీలించారు. అనంతరం నర్సరీలను సందర్శించారు.సిబ్బందికి పలు సూచనలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పశువుల షెడ్ల నిర్మాణాలను శరవేగంగా పూర్తి చేయాలని సూచించారు. నర్సరీలలో మొక్కలను సంరక్షించేందుకు తగిన జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు.ఉపాధి హామీ పథకం పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఆయన వెంట ఈజీఎస్ సిబ్బంది. పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నాగమణి మృతికి ఎంపీ రవిచంద్ర సంతాపం

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

ముదిగొండ మండల మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి నాగమణి ఆకస్మిక మరణం పట్ల రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర దిగ్భ్రాంతి చెందారు. ఆమె మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. దు:ఖ సాగరంలో ఉన్న కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. హరిప్రసాద్, కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని.. మనో నిబ్బరం కలిగించాలని భగవంతుడిని ప్రార్థించారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు

**కారేపల్లి :సూర్య మేజర్ న్యూస్**



మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి ఒక రోజు జైలు శిక్షణ ఖరారైనట్లు కారేపల్లి ఎస్ .రాజారాం తెలిపారు. ఇటీవల కామేపల్లి మండలానికి చెందిన శివకుమార్ మద్యం సేవించి వాహనం నడుపు తుండగా కారేపల్లిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుకోని కోర్టు ప్రవేశపెట్టగా అతనికి ఒక రోజు జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. వాహన చోధకులు మద్యం సేవించి వాహానాలు నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలని ఎస్సై కోరారు.

# పట్టు వదలకుండా చివరి వరకు పోరాడితే విజయం సాధించవచ్చు....












**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-టెన్నిస్ క్రీడ మనిషిలోని నైపుణ్యతను, క్రీడాస్ఫూర్తిని చాటుతుంది**
**-ఆల్ ఇండియా ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ను టాస్ వేసి ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఓటమి అంచు వరకు వెళ్లి కూడా పట్టుదలతో ప్రయత్నిస్తే చివరికి విజయం సాధించవచ్చనే స్ఫూర్తి మనకు టెన్నిస్ క్రీడా ఇస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు .స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో ఖమ్మం జిల్లా టెన్నిస్ అసోసియేషన్ (కే.డి.టి.ఏ.) అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ ను శనివారం జిల్లా కలెక్టర్ టాస్ వేసి ప్రారంభించారు.సర్దార్ పటేల్ స్టేడియం చుట్టూ తిరిగి కలెక్టర్ సౌకర్యాలను, టెన్నిస్ కోర్టులను పరిశీలించారు. టోర్నమెంట్ నిర్వాహకులతో మాట్లాడి ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని వారితో కలిసి కలెక్టర్ ట్రయల్ మ్యాచ్ ఆడి తనకు క్రీడల పట్ల ఉన్న మక్కువను ప్రదర్శించి ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మొట్టమొదటి సారిగా జాతీయ స్థాయి టెన్నిస్ క్రీడా పోటీలకు ఖమ్మం వేదికైందని అన్నారు. మంచి కోర్టు, అహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేసుకోవడం మన జిల్లాలో ఉన్న టెన్నిస్ అసోసియేషన్ చిత్తశుద్ధికి నిదర్శనమని కలెక్టర్ ప్రశంసించారు. రాబోవు రోజుల్లో మరింతగా మన క్రీడా స్ఫూర్తి చాటుకునేలాగా టెన్నిస్ క్రీడను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. టెన్నీస్ తనకు చాలా ఇష్టమైన క్రీడ అని అన్నారు. ఖమ్మంలో టెన్నిస్ కోర్టు నిర్వహణ చాలా బాగుందని, ఇక్కడ పిల్లలకు టెన్నిస్ లో మంచి శిక్షణ అందిస్తున్న కోచ్ లు ఉండటం మన ందరి అదృష్టమని అన్నారు. టెన్నిస్ క్రీడ ద్వారా మంచి ఫిజికల్ ఫిట్ నెస్, మెంటల్ స్టేబిలిటీ లభి స్తాయని అన్నారు. టెన్నిస్ క్రీడలో ఎటువంటి పరిస్థి తుల్లో నుంచైనా విజయం సాధించవచ్చని, 5 సెట్లలో రెండు సెట్లు కోల్పోయి మూడవ సెట్ లో చివరి పాయింట్ దగ్గర నుంచి పోరాడీ విజయం సాధిం చిన మ్యాచ్ లు అనేకం ఉన్నాయని, ఫెదరర్, నాథల్, జకోవిచ్ లాంటి క్రీడాకారులు అనేక సార్లు ఓడిపోయే పరిస్థితుల నుంచి విజయం సాధించారని కలెక్టర్ తెలిపారు. మన జీవితంలో కూడా ఎటువంటి పరిస్థితులు వచ్చిన నిబద్ధతతో, నిజాయితీగా ఉంటూ ఓటమి ఒప్పుకో కుండా చివరి వరకు పట్టు వదలకుండా మన పని చేస్తే తప్పనిసరిగా విజయం సాధిస్తామని, ఆ స్ఫూర్తి మనకు టెన్నిస్ క్రీడ అందిస్తుందని కలెక్టర్ విద్యార్థులకు తెలిపారు.టెన్నిస్ క్రీడ ఆడుతున్న సమయంలోనే పోటీ ఉంటుందని, గేమ్ ముగిసిన తర్వాత గెలుపు, ఓటములతో సంబంధం లేకుండా క్రీడా స్ఫూర్తి ప్రతి ఒక్కరు పాటించాలని కలెక్టర్ సూచించారు. డబుల్స్ గేమ్ ద్వారా ఇద్దరు క్రీడాకారుల మధ్య సమన్వయం ఎలా ఉండాలో మనకు తెలుస్తుందని అన్నారు. భారతదేశం నుంచి మరో లియాండర్ పేస్, సానియా మీర్జా లాంటి టెన్నిస్ క్రీడాకారులు రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఆర్థికంగా సూపర్ పవర్ అవడంతో పాటు క్రీడలలో కూడా భారతదేశం మరింత రాణించాలని అన్నారు. జీవితంలో విద్యార్థులు క్రీడలు, చదువు, కుటుంబం, ఫ్రెండ్స్ అందరినీ బ్యాలెన్స్ చేస్తూ ఉండాలని కలెక్టర్ సూచించారు. మొదటి జాతీయ మ్యాచ్ ను కర్ణాటకకు చెందిన ఆర్యన్ మెహతా, మహారాష్ట్రకు చెందిన ఆదిత్య రానావడే అనే ఇద్దరు క్రీడాకారుల మధ్య తొలి మ్యాచ్‌ను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ టాస్ వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, ఏసీపీ కుమారస్వామి, ట్రాఫిక్ సిఐ సాంబశివరావు, టెన్నిస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు చల్లపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి డా. అనిల్ కాసినేని, ట్రెజరర్ కాంపాటి సత్యనారాయణ, చీఫ్ రిఫరీ ప్రవీణ్ నాయక్, కాళ్ల పాపారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ రమేష్, కాళ్ల సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్‌లో ఘనంగా ప్రీ-ప్రైమరీ స్పోర్ట్స్ మీట్












**ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

శ్రీ చైతన్య స్కూల్, మామిళ్లగూడెం బ్రాంచ్‌లో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు ప్రత్యేకంగా నిర్వహించిన 2024-2025 స్పోర్ట్స్ మీట్ ఎంతో ఉత్సాహంగా సాగింది. చిన్నారుల క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తూ, వారిలో స్ఫూర్తిని పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా బి వీరభద్రమ్మ సిడిపిఓ ఐసిడిఎస్ (ప్రాజెక్ట్, ఖమ్మం అర్బన్) జే. రత్నకుమారి (, ఏ సి డి ఏ పి ఓ తిరుమలాయపాలెం ప్రాజెక్ట్) హాజరై, విద్యార్థులను ప్రోత్సహించారు.పిల్లల కోసం రన్నింగ్ రేస్, లెమన్ అండ్ స్పూన్ రేస్, జిగ్-జాగ్ రేస్, బాల్ బ్యాలెన్సింగ్, హప్ స్కోచ్ వంటి వినోదాత్మక క్రీడా పోటీలు నిర్వహించగా, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని వారిని ప్రోత్సహించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, "క్రీడలు పిల్లల్లో ధైర్యాన్ని, సహనాన్ని, సమిష్టి భావనను పెంపొందిస్తాయి. బాల్య దశ నుంచే వారి సమగ్రాభివృద్ధికి క్రీడలు ఎంతో అవసరం. ఈ స్పోర్ట్స్ మీట్ ద్వారా పిల్లలలో స్వస్థత, ఆనందం పెరుగుతాయి" అని అన్నారు.

పోటీల్లో విజయం సాధిం చిన విద్యార్థులను మెడల్స్, సర్టిఫికేట్‌లు అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య చైర్మన్ శ్రీధర్ , డైరెక్టర్ శ్రీ విద్య , ఏ.జీ.ఎం.చేతన్ , ప్రిన్సిపల్ నీరజ , ప్రీ-ప్రైమరీ కోఆర్డినేటర్ గౌత మి ,పి.పి.టి ఇన్‌చార్జ్ గీత , పి. ఈ .టి.క్రిష్ణ ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అఖిల భారత పోలీసు బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధించిన హెడ్ కానిస్టేబుల్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తెలంగాణ పోలీసుశాఖ - 2025 అఖిల భారత పోలీసుబ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలకు అర్హత సాధించిన హెడ్ కానిస్టేబుల్ టి. క్రిష్ణసూరి ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. హైదరాబాదులోని పోలీస్ అకాడమీలో ఫిబ్రవరి 20,21 తేదీలలో 45 సం, నుండి 50 సం,,రాల వయస్సు కేటగిరీ విభాగంలో నిర్వహించిన సెలక్షన్ టోర్నమెంట్‌లో మొదటి స్థానంలో క్రిష్ణసూరి నిలిచారు. మార్చి నెలలో కేరళలోని కొచ్చి లో నిర్వహించే ఆల్ ఇండియా పోలీసు బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు పాల్గొనేందుకు సిద్ధం అవుతున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని పతాకాలు సాధించాలని పోలీస్ కమిషనర్ అకాంక్షించారు.



## నేడే తెలంగాణ గురుకుల 5వ తరగతి ప్రవేశ పరీక్ష

**వైరా టౌన్(సూర్య న్యూస్):-**

తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాలలో 5 వ తరగతి ప్రవేశ పరీక్ష ఆదివారం వైరా లోని గురుకుల పాఠశాలలో జరుగుతుందని పాఠశాల చీఫ్ సూపరింటెండెంట్ బి.రమ ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాలలో 192 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రానికి ఉదయం 10 గంటలకు చేరుకోవాలని 11 గంటలకు పరీక్ష ప్రారంభం అవుతుందని తెలిపారు. బ్లూ ,బ్లాక్ బాల్ పాయింట్ పెన్నులు,హాల్ టికెట్ ,పరీక్ష ప్యాడ్ తెచ్చుకోవాలని తెచ్చుకోవాలని రమ తెలిపారు.

## చివరి ఆయకట్టు వరకు సాగర్ నీరు.....

**-సాగర్ జలాలను వృధా చేయొద్దు....**

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**





మధిర వ్యవసాయ సంచాలకులు ఎస్ విజయ్ చంద్ర ఎన్ఎస్పి ఆయకట్టు పరిధిలోని నాగిలిగొండ తిమ్మినేని పాలెం నేరడ ప్రొద్దుటూరు గ్రామాల పరిధిలోని పంటలను పరిశీలించారు. రైతులకు ఎన్ యస్ పి వారబంది పద్ధతిలో ఇచ్చే షెడ్యూల్ ను ఆయకట్టు పరిధిలోని గల రైతులు కాలువల ద్వారా వచ్చే నీళ్లను వృధా చేయకుండా పంటలకు అవసరమైన పద్ధతిలో వినియోగించుకోవాలని తద్వారా పంటల యొక్క దిగుబడిని పెంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్పి ఏఈ సందీప్ మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస వ్యవసాయ విస్తరణ అధికారులు రాము తేజ మరియు రైతులు పాల్గొన్నారు.


# అటవీ చట్ట ప్రకారమే అభివృద్ధి పనులు



**– అటువై శాఖ ఉన్నత అధికారి విక్రమ్ సింగ్.**


**– రాష్ట్రంలోనే ప్రసిద్ధ పర్యాటక ప్రాంతంగా పులిగుండాల**











**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పులిగుండాలను అటవీశాఖ చట్ట ప్రకారమే పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడం జరుగుతుందని అటవీ శాఖ ఉన్నత అధికారి విక్రమ్ సింగ్ అన్నారు. పెనుబల్లి మండలంలోని పులిగుండాలలో విలేకరుల సమావేశంలో విక్రమ్ సింగ్ మాట్లాడుతూ... పెనుబల్లి మండలంలోని పులిగుండాల ప్రాజెక్టు అటవీ ప్రాంతాన్ని ఎకో టూరిజంలో భాగంగా పులిగుండాల కనిగిరి అటవీ ప్రాంతాన్ని తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. వన సంరక్షణ సమితి ఇతర శాఖలవారు అన్ని రకాలుగా తోడ్పటు అందిస్తున్నారని తెలిపారు. ఎఫ్డిఓ సత్తుపల్లి మంజుల, ఎఫ్ఆర్ఓ తల్లాడ ఉమా ఇతర అటవీ శాఖ అధికారులు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడంలో కృషి చేస్తున్నారని తెలిపారు. శాశ్వత రోడ్లు, భవనాలు నిర్మాణాలు జరగవని తెలిపారు. అటవీ శాఖ చట్ట ప్రకారమే అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలలో కనిపించని అరుదైన పక్ష జాతులను గుర్తించామని అన్నారు. జనసంచారం లేని అనువైన వాతావరణం, ఆహారం లభించడం వలన అరుదైన పక్షజాతిలో పులిగు ండాల అటవీ ప్రాంతంలో విహరిస్తున్నాయని తెలిపారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా అన్ని రకాల ఏర్పాట్లను అటవీ శాఖ తీసుకుంటుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నలుమూలల నుండి వన విహారానికి వచ్చే పర్యాటకులకు సౌకర్యాలు, రక్షణ వ్యవస్థలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పులి గుండాల పర్యాటక ప్రాంతంతో పెనుబల్లి మండలానికి ప్రత్యేక సంతరించుకుంటుందని పులిగుండాల కనిగిరి కొండలు వన విహార యాత్రికులతో జరిగే ఏర్పాట్లతో సిరిబల్లి మండలానికి తలమానికంగా మారుతుందని తెలిపారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో పేరెంట్స్‌కి క్రీడా పోటీలు






**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–**
పట్టణపరిధిలో స్థానిక భజన మందిర్ రోడ్ లోని శ్రీ చైతన్య పాఠశాల లో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ప్రగతి మైదా నంలో శనివారం క్రీడా పోటీలు నిర్వహించారు. విద్యార్థులతో పాటు వారి తల్లితండ్రులకు కూడా పోటీలు నిర్వహి ంచారు. తల్లితండ్రులు ఎంతో ఉత్సాహంగా క్రీడలలో పాల్గొని ఆనందించారు. కొంతమంది పేరెంట్స్ పాటలు పాడి అలరించారు. మొత్తం మీద పేరెంట్స్ తమ



బాల్యాన్ని గుర్తుచేసుకొని ఆనందించారు. పోటీలలో గెలుపొందిన తల్లితండ్రులకు, పిల్లలకి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వి.యస్.న్ మూర్తి , ఏ.జీ.ఎం జయప్ర కాష్, ప్రీప్రైమరీ కోఆర్డినేటర్ జయశ్రీ, ఇంచార్జి రేణుక ఉపాధ్యాయని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్షల ఏర్పాట్లు అంతా సిద్ధం

**– ప్రిన్సిపల్ చైతన్య**




**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల కళాశాలలో ఆదివారం నిర్వహించే కామన్ ప్రవేశ పరీక్షల ఏర్పాట్ల కు అంత సిద్ధం చేసినట్లు గురుకుల కళాశాల ప్రిన్సిపల్ చైతన్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్టి, ఎస్సి, బీసీ, జనరల్ గురుకులాల్లో 2025- 26 విద్యాసంవత్సరానికి గాను 23వ తేదీ ఐదో తరగతి నుండి 9వ తరగతి వరకు జరిగే కామన్ ప్రవేశ పరీక్షకు గురుకుల కళాశాలలో అన్ని ఏర్పాట్లు చేశామని, వచ్చే అభ్యర్థులు ఉదయం 10 గంటల లోపు సెంటర్కు రావాలని, విద్యార్థులు పరీక్షలకు వచ్చేటప్పుడు బ్లూ అండ్ బ్లాక్ బాల్ పాయింట్ పెన్, హాల్ టికెట్ తెచ్చుకోవాలని, 11 గంటల తర్వాత వచ్చే అభ్యర్థులను అనుమతించబడదన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో బాలమేళా



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–**
మండల పరిధిలోని రాజా పురం మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాలలో శనివారం బాలమేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యా వనరుల శాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్, రిటైర్డ్ ఆర్జెడి సరోజినీ దేవి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్య వనరుల శాఖ అధికారి మాట్లాడుతూ ఎర్రగుంట కాంప్లెక్స్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులు పలు రకాల ప్రాజెక్టులను ప్రదర్శన చేశారన్నారు. ఉత్తమ ప్రదర్శన చేసిన ప్రాజెక్టులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధారావత్ రమేష్, అన్నపురెడ్డిపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఏ వెంకటేశ్వరరావు, రాజాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు చల్లా భాస్కరరావు, పలు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వసుంధర, భూక్య శ్రీను, తేజావత్ కృష్ణ, అగ్గి రవి, బానోతు నాగేశ్వరావు, దారావత్ పుల్లయ్య, బాణావత్ సీతారాం, ఎం అనిత, కే వెంకట నిర్మల, పద్మ, రమేష్, మోహన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ఔదార్యం

**– రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన జనగాం రాందాస్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేత**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ తన ఓదార్యాన్ని చాటుకున్నారు.జనగాం రాందాస్ మరణ వార్త తెలిసిన వెంటనే నగర నాయి బ్రాహ్మణ సంఘం ఐక్య వేదిక అధ్యక్షుడు యలమందల జగదీష్, కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్ సంఘటన గురించి పోలీస్ అధికారులతో మాట్లాడి బాదిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు .రాందాస్ మృతదేహాన్ని పోస్టమార్టం అనంతరం వారి స్వగ్రామానికి తరలిం చేందుకు అంబులేన్స్ ను ఏర్పాటు చేసి, వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద బార్బర్ షాపులో పనిముగించుకొని తన స్వగ్రామమైన మహ్మదాపురం వెళుతుండగా రాత్రి సుమారు 10 గంటల సమయంలో తిరుమలాయపాలెం సమీపం కొక్కిరేణి క్రాస్ రోడ్డు వద్ద వరంగల్ వైపు నుండి ఖమ్మం వస్తున్న గుర్తు తెలియని వాహనం వేగంగా ఢీకొట్టడంతో జనగాం రాందాస్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.విషయం తెలు సుకున్ననగర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్య వేదిక అధ్యక్షుడు యలమందల జగదీష్ కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్. నంద్యాల నరసిం హారావు.సురబి సైదులు.శ్రీరాముల సైదులు శ్రీపతి రామనాథం. శ్రీరా ముల విజయ్ సురబి సందీప్.యలమందల శ్రీను.గొల్లపుడి.ఉపేందర్ రాందాస్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి ఆర్దిక సాయం అందించారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 23, ఫిబ్రవరి 2025

## అకాల వర్షానికి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** అకాల వర్షంతో రైతుల మొక్కజొన్న పంట గాలికి కింద పడిపోయి ,పంట పూర్తిగా దెబ్బతిన్నదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ టేకులపల్లి మండల నాయకులు జరుపుల సుందర్ శనివారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా సుందర్ మాట్లాడుతూ ఎండబెట్టిన మిర్చి తడిసిపోయి, రైతులు చాలా దుఃఖంలో ఉన్నారని, తడిసిపోయిన మిర్చిని, ప్రభుత్వ కొనుగోలు చేయాలని పడి పోయిన, మొక్కజొన్న ఇతర పంటలను సర్వే చేసి నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయ అధికారులు, నిర్లక్ష్యం చేయకుండా రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## వీరారెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య



**అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్)** మండలపరిధిలోని మొండికుంట గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు తిప్పారెడ్డి వీరారెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందాడు. ఆయన పార్ధివ దేహానికి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య పూలమాలవేసి నివాళులర్పించిన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబుపై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్‌కు లేదు




### టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా ఎందుకు మార్చారో చెప్పాలి
### టీడీపీ ఉమ్మడి జిల్లా నాయకులు అరెం రామయ్య

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై మాట్లాడే నైతిక హక్కు బిఆర్ఎస్ పార్టీకి లేదని తెదేపా జిల్లా సీనియర్ నాయకులు ఆరెం రామయ్య పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకుల సమావేశంలో రామయ్య మాట్లాడుతూ 2023 డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమిని చవిచూసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలకు వారి ముఖాలను చూపించే పరిస్థితులు లేవన్నారు. 2024 పార్లమెంట్ ఎలక్షన్స్ లో తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ ను తిరస్కరించి ఘోరంగా ఓడించారని తెలిపారు. జాతీయ నాయకుడు చంద్రబాబుపై వ్యాఖ్యానించే ముందు టిఆర్ఎస్ ను బిఆర్ఎస్ గా ఎందుకు మార్చారో చెప్పాలని,దేశ రాజకీయాల్లో ప్రవేశించేందుకు కాదా... అని రామయ్య ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా చంద్రబాబు నాయుడు కు దక్కుతున్న ఆదరణను చూసి బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక వారి స్థాయికి మించి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేసారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నాటి ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు తెలంగాణ ప్రాంతానికి ఎన్నో వనరులను సమకూర్చారని, అభివృద్ధి పథంలో ముందుకు నడిపారని పేర్కొన్నారు.జాతీయ స్థాయి నేత చంద్రబాబు నాయుడు కి తెలంగాణలో పర్యటించే హక్కు లేదా అని బిఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు.తెదేపా పార్టీ ని, నాయకులను కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా ఏమిటో చూపిస్తామని రామయ్య హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు చలమల గోవిందు, రొకటి నరసింహారావు, పొదిలి రామారావు పాల్గొన్నారు.

## సింగరేణి హైస్కూల్లో ఘనంగా ప్రపంచ ఆలోచన దినోత్సవం






**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాల ఇల్లందు లో స్కౌట్స్ ఉద్యమ నిర్మాత బేడేన్ పావెల్ జన్మదిన వేడుకలు (వరల్డ్ తింకింగ్ డే) శనివారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎస్ ఓ టు జి.యం. రామస్వామి స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకాన్ని ఆవిష్కరించి బేడేన్ పావెల్ దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి సర్వమత ప్రార్ధనలు చేసారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ దేశాన్ని కాపాడేందుకు సరిహద్దుల్లో సైనికులు ఏవిధంగా రేయింబవళ్ళు శ్రమిస్తారో, స్కౌట్స్ అండ్ గైడ్స్ సమాజంలోని రుగ్మతలను నిర్మూలించేందుకు కృషి చేయాలని, క్రమశిక్షణ, దేశభక్తి, జాతీయభావాలు, పెంపొందించుకొని బాలభటులుల సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఉద్భోదించారు. తరువాత బాలభటులు రూపొందించిన గైడ్స్ ప్రదర్శించిన సాహస ప్రదర్శనలు ఆకట్టుకున్నా యని కొనియాడారు. తదుపరి వివిధ క్యాంపు లలో పాల్గొన స్కౌట్స్ అండ్ గైడ్స్ వారితో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో డి.జి.యం (పర్సనల్) జి.వి.మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్, పాఠశాల కరెస్పాండంట్ సుధాకర్, ప్రధాన ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్, స్కౌట్ మాస్టర్స్ సంగాల సుధాకర్, జి.మహేష్ కుమార్, గైడ్ క్యాప్టెన్ టి.స్రవంతి, ఉపాధ్యాయులు బొద్దుల శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కే.సాయిస్వరూప్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అదనపు తరగతి గదుల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి






### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్

**మణుగూరు/భద్రాచలం ఐటీడీఏ, సూర్య (మేజర్ న్యూస్)–** గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడానికి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల్లో నిర్మాణం చేపడుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యేలా ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.శనివారం మణుగూరులోని గిరిజన సంక్షేమ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్మాణం చేపడుతున్న అదనపు క్లాస్ రూమ్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినిలకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యంగా ఉండేలా తరగతి గదుల నిర్మాణం చేపట్టాలని వర్షాకాలంలో వర్షపు నీరు నిలవకుండా చూడాలని అన్నారు. రూ 1కోటి 80 లక్షలతో నిర్మాణం చేపడుతున్న 12 అదనపు తరగతి గదులు అన్ని హంగులతో ఆరు నెలల్లోనిర్మాణం పూర్తిచేయాలని అలాగే పోలీస్ స్టేషన్లో నిర్మాణం చేపడుతున్న కౌన్సిలింగ్ హాలును పరిశీలించి ఒక నెలలో నిర్మాణం పూర్తి కావాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అనంతరం జిపిఎస్ పాఠశాలను సందర్శించి ఉద్దీపకం వర్క్ బుక్స్ సంబంధించిన పాఠ్యాంశాలను విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నది పిల్లలను అడిగి వారి చేత బోర్డుపై రాయించి విద్యార్థులను లేపి వర్క్ బుక్ లోను సారాంశాలను అడిగి తెలుసుకున్నారు. 3 తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న గిరిజన పిల్లలు ఇంగ్లీష్, గణితం చదవడం రాయడంలో వెనుకబడిపోతున్నందున గణితంలో గణిత ప్రాథమిక స్థాయి సంఖ్యల నుండి కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగా ఆహారాలు వాటికి సంబంధించిన కృత్యాలు, చిత్రాలతో విద్యార్థి పాఠశాలల్లో ఆనందంగా నేర్చుకొనుటకు అనుకూలంగా రూపొందించామని, ఇంగ్లీష్ మీడియంలో రూపొందించిన ఉద్దీపకములు విద్యార్థులు సొంతంగా తామంతట తామే వీటిలోని కృత్యాలు బొమ్మల ఆధారంగా చదువుకొని దానిలోని కృత్యాలను చేసే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. విద్యార్థిని, విద్యార్థులు పాఠశాలలో నేర్చుకున్నదే కాక తదుపరి ఇంటి వద్ద ప్రాక్టీస్ చేసుకోవడానికి అనుగుణంగా ఈ వర్క్ బుక్ ను తయారు చేయడం జరిగిందని, ఈ పాఠశాలల్లో ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలను పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధించడం వలన పిల్లలు నైపుణ్యాలు పెంచుకుంటునట్లు అర్థమవుతుందని, సంబంధిత ఉపాధ్యాయులు పిల్లల చేత పుస్తకంలోని కృత్యాలను తెలియజేసి బోర్డుపై రాయించి పిల్లల చేత చెప్పించాలన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో హెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్




**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం హెల్త్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎ అనిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డాక్టర్ నంద్యాల దీపిక విద్యార్థినిలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పిరియడ్స్ సమయంలో అమ్మాయిలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. యుక్త వయస్సులో పరిశుభ్రత లోపించడం వలన భవిష్యత్‌లో అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. విద్యలో ముందుజగా ఉంటూ భవిష్యత్‌లో ఆర్థిక స్వావలంభన సాధించే విధంగా కృషిచేయాలని విద్యార్థినిలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి నర్సింహారావు, స్టూడెంట్స్ కౌన్సిలర్ సాహెద, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## పులి సరోత్తమ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

### జిల్లా బీజేపీ మాజీ కన్వీనర్ నాల్ల సోమసుందర్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్ ) –** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పులి నరోత్తమ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి మాజీ కన్వీనర్ నాల్ల సోమసుందర్ కోరారు. ఈ సందర్భంగా ఇల్లందు డిగ్రీ కళాశాల సింగరేణి హై స్కూల్ బుజ్జాయిగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో 35 మంది ఉపాధ్యాయులను కలిసి ఓటును అభ్యర్థించారు. సమస్యలపై ఎలుగెత్తి ప్రశ్నించే గొంతుక సరోత్తమ రెడ్డిదని ,ప్రపంచం మెచ్చిన నాయకుడు మోదీజీ ప్రతినిధిగా మీముందుకు వచ్చిన సరోత్తమ రెడ్డిని అత్యధిక మెజారిటితో మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపీ కృష్ణ,పట్టణ కన్వీనర్ మురళీకృష్ణ, పవన్ బానోతు,శివం, సంతు, అజయ్ తదితరలు పాల్గొన్నారు.

# ఎస్టీ కమిషన్ సిఫార్స్ మేరకు రోడ్ల నిర్మాణానికి చర్యలు

### నాడు ప్రజాప్రతినిధిగా ఎస్టి కమిషన్ కు పలుమార్లు లేఖలు

### ఫలించిన ఎన్కూర్ మాజీ ఎంపీపీ అరెం వరలక్ష్మి కృషి

**ఏన్కూరు,సూర్య(మేజర్ న్యూస్) -** ఏన్కూరు మండలం ఏజెన్సీ ప్రాంతంలోని రోడ్ల నిర్మాణానికి జాతీయ ఎస్టీ కమిషన్ సిఫార్స్ మేరకు చర్యలు చేపడుతున్నారు.అందుకు సంబంధించిన వివరాలను శనివారం ఎన్కూర్ మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి విలేకరులకు వెల్లడించారు.తన పదవీకాలంలో ఏన్కూరు నుండి కొత్త మేడేపల్లి,ఒంటిగుడిశ నుండి నాచారం,గంగుల నాచారం నుండి సూరారం,తిమ్మరావుపేట నుండి ఉప్పల చెలక,తూతక్క లింగన్నపేట నుండి భగవాన్ నాయక్ తండ తదితర గ్రామాల లింక్ రోడ్లను నిర్మించాలని అనేకసార్లు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా గిరిజన గ్రామాలు,గిరిజనుల పట్ల నిర్లక్ష్యంతో నిధులు మంజూరు చేయలేదన్నారు.దీంతో విసుగు చెందిన తాను గత ఏడాది అక్టోబర్ 10న లేఖ ద్వారా జాతీయ ఎస్టి కమిషన్ కు ఫిర్యాదు చేశానని వివరించారు.గిరిజన ప్రాంతాల అభివృద్ధి పై ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు? రోడ్ల నిర్మాణానికి విధులు ఎందుకు నిధులు మంజూరు చేయడం లేదు? పూర్తి వివరాలు పంపాలని జాతీయ ఎస్టీ కమిషన్ ఖమ్మం జిల్లా కలెక్టర్ కు ఉత్తర్వులు



ఎ ం ఎా ం ని తెలిపారు. ఉత్తర్వులపై స్పందించిన జిల్లా కలెక్టర్ పూర్తి వివరాలను సేకరించి పంచాయతీరాజ్ శాఖకు నిధుల వ ు ం జూ ం ు క ు ప్రతిపాదనలు పంపినట్లు తనకు లేఖ ద్వారా ఎస్టి కమిషన్ తెలియజేసినట్లు చెప్పారు.అతి త్వరలోనే పలు గ్రామాల లింక్ రోడ్ల నిర్మాణం జరుగుతుందని మాజీ ఎంపీపీ ఆశాభావం వ్యక్తం చేశారు.గిరిజనుల పట్ల ప్రభుత్వాలు చులకనగా చూస్తున్నాయని,గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించడం లేదని,కేటాయించిన నిధులు కూడా పూర్తిగా సద్వినియోగం చేయడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని పేర్కొన్నారు.తద్వారా గిరిజన గ్రామాలు,అక్కడి ప్రజలు వెనుకబాటుకు నెట్టివేయబడ్డారని మాజీ ఎంపీపీ అరెం వరలక్ష్మి ప్రభుత్వాల వైఫల్యాలను దుయ్యాబట్టారు.

# సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టాలి

### కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్) -** సత్తుపల్లిలోని పి.వి.ఎన్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు చేపట్టాలని ఐ.ఎన్.టి.యు.సి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ కోరారు. శనివారం సత్తుపల్లిలో రజాక్, ఐఎన్టియుసి బృందం సత్తుపల్లి పి.వి.ఎన్ కాలనీ సమస్యలను ఉద్యోగులని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తుపల్లిలో ఉద్యోగుల కుటుంబాలు నివసించుటకు సింగరేణి యాజమాన్యం సుమారు మూడు సంవత్సరాల క్రితం సింగరేణి క్వార్టర్స్ నిర్మించినప్పటికీ సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు కాలనీలో మౌలిక సదుపాయాలు యాజమాన్యం కల్పించలేదన్నారు. సింగరేణి సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యంలో 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిలో సింగరేణిలో ఎక్కడ లేని విధంగా కొత్తగూడెం ఏరియా సత్తుపల్లి నుండి సుమారు 13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ మౌలిక వసతులు లేక కార్మికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. సత్తుపల్లిలో సింగరేణి మొదలై 20 సంవత్సరాల గడుస్తున్నప్పటికీ ఉద్యోగులకు కనీస మౌలిక వసతులు కల్పించకపోవడంపై కార్మికులు విచారం వ్యక్తం చేశారు.పి.వి.ఎన్ కాలనీ మౌలిక వసతులు మెరుగుపరచాలని, ఉద్యోగుల సంక్షేమం విషయమై యాజమాన్యం చొరవ చూపాలని



డిమాండ్ చేశారు. ముఖ్యంగా కాలనీలో ఉద్యోగులు వివిధ శుభకార్యాల నిర్వహణ కోసం కమ్యూనిటీ హాల్ వెంటనే నిర్మించాలని , వాకింగ్ ట్రాక్ , కాలనీ కార్మిక వాడలలో లైటింగ్ , కాలనీ అటవీ ప్రాంతానికి దగ్గరలో ఉన్నందున కాలనీ ప్రహరీ చుట్టూ ఓవర్ హెడ్ లైటింగ్, ఓపెన్ జిమ్, సూపర్ బజార్ , కాలనీ నుండి ఉద్యోగులు డ్యూటీకి వెళ్లే మార్గంలో స్మశాన వాటిక ఉండడంవల్ల ఇబ్బంది పడుతున్నారని చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని, కాలనీ సత్తుపల్లి పట్టణానికి శివారులో ఉండటంవల్ల ఉద్యోగుల కుటుంబాల భద్రత నిమిత్తం సెక్యూరిటీ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవరావు ( జి.ఎం చర్చల ప్రతినిధి) గౌస్ ( బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ) , తీగల క్రాంతి కుమార్ (బ్రాంచ్ సెక్రటరీ) , సీతారామరాజు ( బ్రాంచ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ )రామారావు ఫిట్ సెక్రెటరీ , జె.వి.ఆర్ ఓసి , బాలాజీ ( ఫిట్ సెక్రటరీ, కిష్టారం ఓసి , నాగేశ్వరరావు ( ఫిట్ సెక్రటరీ, జె.వి.ఆర్ సి.హెచ్.పి) , జే.వి.ఆర్ ఓసి అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోట, సురేష్, ఐ వి రెడ్డి, చాంద్, రఫీ, రామచందర్, యాకూబ్ , మోహన్ , మురళి , నాగేందర్ , శ్రీధర్, బాలకృష్ణ రాము, ఉపేందర్ రెడ్డి, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు








### ప్రారంభించిన డైరక్టర్ డి.సత్యనారాయణ రావు

**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి కాలరీస్ కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో శని, ఆదివారాల్లో నిర్వహించే కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభమయ్యాయి. శనివారం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా సింగరేణి డైరక్టర్ (ఈ,ఎం) డి.సత్యనారాయణ రావు హాజరై య్యారు ముందుగా ఎస్ అండ్ పిసి సిబ్బంది స్కౌట్స్ కలర్ పార్టీ ముఖ్య అతిథిని వేదిక వద్దకు తీసుకొని రాగా, ఒలంపిక్ పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఒలంపిక్ జ్యోతి ని వెలిగించి బెలూన్ లను ఎగురవేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరక్టర్ సత్యనారాయణ రావు మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి కోల్ ఇండియా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను సింగరేణి కార్పొరేట్ ఏరియా నిర్వహించుకోవటం చాలా సంతోషం అని, క్రీడా ప్రతిభతో స్నేహభావంతో క్రీడలలో రాణించాలని, క్రీడలు అనేవి శారీరక దృఢత్వానికి, ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ పోటీలలో పాల్గొనే కోల్ ఇండియా పరిధిలోని9 బొగ్గు సంస్థల జట్లు అయిన సింగరేణి, బిసిసిఎల్, సిసిఎల్, సిఎంపిడిఐ, ఈసిఎల్, ఎన్సిఎల్, ఎస్ఈసిఎల్, ఎంసిఎల్,డబల్యూసిఎల్ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఐఆర్ , పిఎం కవితా నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో విశిష్ఠ అతిధులుగా గుర్తింపు సంఘం (ఏఐటీయూసి) అడిషనల్ జనరల్ సెక్రటరీ మిరియాల రంగయ్య , ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి ) జనరల్ సెక్రటరీ సి.త్యాగరాజన్, సింగరేణి సిఎంఓఏఐ వైస్ ప్రెసిడెంట్ పి రాజీవ్ కుమార్, డిజిఎం(పర్సనల్) లు కే.అజయ్ కుమార్, జి.రాజేంద్ర ప్రసాద్, అజయ్ కుమార్, వై.వి.ఎల్.వరప్రసాద్, బి.శివ కేశవ రావు, డిజిఎం(సివిల్) పి.రాజశేఖర్ , అధికారులు, యూనియన్ నాయకులు, ,స్పోర్ట్స్ సూపర్ వైజర్ లు , వెల్ఫేర్ ఎస్, పిసి, ఈ, ఎం, సివిల్, మెడికల్, ఫారెస్ట్ శాఖల సిబ్బంధి, 9 బొగ్గు సంస్థల జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో బడెన్ పావెల్ జయంతి



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు బడెన్ పావెల్ జయంతిని ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఎస్ జీ ఎఫ్) ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లోని చిల్డ్రన్స్ పార్క్ లో ఉన్న బడెన్ పావెల్ విగ్రహానికి స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ఉమెన్స్ గిల్డ్ భద్రాద్రి జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ నూరి మెహరున్నిసా అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎస్జీఎఫ్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్, రాష్ట్ర కోఆర్డినేటర్ మహమ్మద్ ఖాసీం, జిల్లా బాధ్యులు హైమావతి,నసీమ్ పాషా, సౌన ,కళ్యాణి,విజయ్ కుమార్, డింపుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్, రవిచంద్రని మర్యాదపూర్వకంగా కలిసినమాజీ మంత్రి వనమా






**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-** హైదరాబాదులోని తెలంగాణ భవన్లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర లను మాజీ మంత్రి, కొత్తగూడెం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరరావు, కుమారులు వనమా రాఘవేందర్ ,వనమా రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కొత్తగూడెం నియోజకవర్గ రాజకీయాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో వనమా వెంట బిఆర్ఎస్వి కొత్తగూడెం నియోజకవర్గం అధ్యక్షులు బత్తుల మధు చంద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల ముగింపు కార్యక్రమానికి సింగరేణి చైర్మన్ హాజరయ్యేనా?




**కొత్తగూడెం సింగరేణి సూర్య, ( మేజర్ న్యూస్)-** సింగరేణి కాలరీస్ ఆతిథ్యంలో జరుగుతున్న కోల్ ఇండియా స్థాయి క్రీడలు పోటీలు ముగింపులో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం హాజరయ్యే నా!? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కోల్ ఇండియా పరిధిలోని పది కంపెనీలకు సంబంధించి క్రీడాకారులు శని, ఆది రెండు రోజులపాటు కొత్తగూడెం ప్రకాశం స్టేడియం గ్రౌండ్లో పోటీల్లో పాల్గొంటున్నారు. తొలి రోజు శనివారం జరిగిన ప్రారంభ వేడుక లను సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణ ప్రారంభించగా ఈ కార్యక్రమాన్ని జిఎం పర్సనల్ కవిత నాయుడు పాల్గొన్నారు. ఈ క్రీడలు పోటీల్లో మొదటి రోజు గెలుపొందిన క్రీడాకారులకు డైరెక్టర్ సత్యనారాయణ, జిఎం కవిత నాయుడు లతోపాటు ఐఎన్టియుసి, ప్రధాన గుర్తింపు సంఘమైన ఏఐటీయూసీ నాయకులు పాల్గొని బహుమతులను అందజేశారు. కోల్ ఇండియా స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ పోటీలు ఈనెల 23వ తేదీన జరగనున్నాయి. ఈ ముగింపు కార్యక్రమం లో కంపెనీ చైర్మన్ బలరాం నాయక్ పాల్గొననున్నట్లు క్రీడలకు సంబంధించి వాల్ పోస్టర్ల లో, కరపత్రాలలో ముద్రించి పంపిణీ చేయడం జరిగింది. అయితే బలరాం నాయక్ ముఖ్యమైన కార్యక్రమాలు ఉన్నందున ఆయన ఢిల్లీకి వెళ్లినట్లు తెలుస్తోంది. దీనిని బట్టి చూస్తే యాజమాన్యం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కోల్ ఇండియా స్థాయి క్రీడల ముగింపు కార్యక్రమంలో కంపెనీ చైర్మన్ పాల్గొని అవకాశాలు కనిపించడం లేదని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తుంది.

# ఘనంగా డిగ్రీ గురుకుల కళాశాల వార్షికోత్సవం



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల డిగ్రీ కళాశాల మొదటి వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. రీజనల్ కోఆర్డినేటర్ రాంబాబు ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ సందర్భంగా రీజనల్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే డిగ్రీ కళాశాల స్థాపించి ఎంతోమందికి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, అలాంటి కళాశాల మొదటి వార్షికోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి గురుకులం కళాశాల ప్రత్యేక అధికారి షేక్ బురాన్, ఎస్సీ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ బాలరాజు, కస్తూరిబా గాంధీ విద్యాలయం ఇన్చార్జి ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఎస్టి గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపల్ చైతన్య, బీసీ గురుకులం అధ్యాపక బృందం వేణు, రాంబాబు, రాము, భరణి, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రముఖ వ్యాపారవేత్త చన్నా లక్ష్మి నరసింహారావు కన్నుమూత

## -పలు పార్టీల నాయకులు సంతాపం

## - బావ మృతి చెందిన 12 గంటల వ్యవధిలోనే మరదలు మృతి

**బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):**

మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త చన్నా లక్ష్మీ నరసింహారావు(78) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి కన్నుమూశారు. ఆయనకు భార్య ముగ్గురు కుమా రులు ఉన్నారు. గ్రామంలో ఎరువులు, పురుగు మందులు, విత్త నాలతో పాటు ఆయిల్ మిల్లును నడిపారు మండలంలోని చుట్టుప్రక్కల ఉన్న గ్రామాలతో పాటు పలు మండలాల నుంచి కూడా రైతులు రావినూతల గ్రామానికి వచ్చి విత్తనాలు ఎరువులు పురుగు మందులు కొనుగోలు చేసేవారు. వివాద రహితుడుగా అందరితో సత్సంబంధాలు కలిగి ఉండేవారు. ప్రముఖ వ్యాపారవేత్తగా జిల్లాలో మంచి పేరుంది. వ్యాపార నిర్వహణతోపాటు పలువురికి ఉపాధి కల్పించడంతోపాటు పలు సేవా, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు చేయూతను అందించేవారు. రావినూతల గ్రామంలోని ఉన్నత పాఠశాలలో చాటిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహు మతులు అందించేవారు. పాఠశాలలో సభా వేదిక నిర్మించేందుకు విరా ళాలు అందించారు. బోనకల్ లోని సాయిబాబా కళ్యాణ మండప నిర్మా ణం, దేవాలయ అభివృద్ధికి విరాళాలు అందించారు. ఎంత ఎదిగితే అం త ఒదిగి ఉండాలన్న తత్వం చివరి వరకు పాటించి అందరివాడిగా చెం గని ముద్ర వేసుకున్నారు. ఆయన మృతదేహాన్ని మాజీ జెడ్పీ చైర్మన్ లిం గాల కమల్ రాజు, మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, వేమూరు ప్రసాద్, మాజీ సర్పంచ్ కొమ్మినేని ఉపేందర్, సిపిఎం నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, కిలారి సురేష్, గుగులోతు పంతు, ఆర్యవైశ్య సంఘం నాయకులు చేడే వెంకటేశ్వర రావు, రంగా





జనార్ధన్ రావు, కలవల బాబు తెల్లాకుల శ్రీనివాస రావు, బచ్చు వెంకటేశ్వ రావు, బచ్చు శ్రీనివాస రావు సందర్శించి సం తాపం తెలిపారు.



**బావ మృతి చెందిన 12 గంటల వ్యవధిలోనే మరదలు మృతి**

ప్రముఖ వ్యాపారవేత్త చన్నా లక్ష్మీ నరసింహారావు శుక్రవారం రాత్రి మృతి చెందగా ఆయన సోదరుడి సతీమణి చన్నా కమలేశ్వరి (58) శనివారం ఉదయం మృతి చెందారు. ఆమెకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. బావ మృతి చెందిన 12 గంటల వ్యవధిలోనే మరదలు మృతి చెందడంతో రావినూతల గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఆమె నేత్రాలను ఖమ్మం నేతనిధికి దానంగా ఇచ్చారు.

# మంత్రి పొంగులేటి చొరవతో తీరనున్న రైతుల కష్టాలు

## – నరసింహులగూడెం ఎత్తిపోతల పథకానికి మహర్దశ

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**



మండలంలోని నరసింహుల గూడెం ఎత్తిపోతల పథకం ఫేస్ 2 లో పంటను సాగు చేస్తున్న రైతుల కష్టాలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో తీరనున్నాయి.మండలంలోని కిష్టా పురం, తురకగూడెం, కూసుమంచి గ్రామాల్లో పలు రకాల పంటలను సాగు చేస్తున్న రైతులు సాగు నీరు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో యువజన కాంగ్రెస్ నాయకులు చెన్ను వెంకటరమణ ద్వారా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా స్పందించిన ఆయన నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి సమ స్యను వెంటనే పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. తక్షణమే నీటి పారుదల శాఖ ఇంచార్జీ డిఈ బాణాల రమేష్ రెడ్డితో మాట్లాడి త్వరితగతిన రైతులకు నీరు అందించేలా కృషి చేయాలని సూచించారు.దీనిలో భాగంగా మంగళవారం సాయంత్రం లోగా విద్యుత్ సమస్యను పరిష్కరించి సాగు నీరు అందించాలని అధికారులను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు భారీ వెంకటేశ్వర్లు, నెల్లూరి శ్రీనివాస్, ఆడేపు గురప్ప,భారీ వీరాస్వామి, ఆడేపు ఉపేందర్, భారీ శేఖర్,ఆడేపు వినోద్,భారీ సాయి కుమార్, పాల్గొన్నారు.

# షైన్ ఇండియా స్కూల్‌లో ఘనంగా సైన్స్ ఎక్స్ పో....















**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**

ఖమ్మం నగరంలోని షైన్ ఇండియా స్కూల్ లో శనివారం ఘనంగా సైన్స్ ఎక్స్ పో ని నిర్వహించడం జరిగింది..ఈ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనను ఖమ్మం నగర మేయర్ నీరజ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభిం చారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు కేవలం సంప్రదాయ బద్ధంగా కాకుండా ఆధునిక ఆలోచనలను జోడించి విద్య ను అందించాలని తద్వారా వారిలో సృజనాత్మకత పెంపొందుతుందని పేర్కొన్నారు... మరో ముఖ్య అతిధిగా ఖమ్మం జిల్లా ఫెమా కన్వీనర్ మువ్వా శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ విద్య అనేది ఉపన్యాస పద్ధతిలో కాకుండా చేయడం ద్వారా నేర్చుకోవడం అనే విధానంలో అందించడం జం గాలని, ఇలాంటి సైన్స్ ఎక్స్ పో లు పిల్లలలో నేను చేయగలను,నేను సాధించగ లను అనే భావనలను పెంపో ఒదిస్తాయని పేర్కొన్నారు.. సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు ,ఖమ్మం జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియే షన్(ట్ర స్మా) అధ్యక్షులు గుర్రం కాంతా రావు ,జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావు ,డాక్టర్ గట్టినేని సురేష్ ,డాక్టర్ మేదరమెట్ల అనిల్ కుమార్ ,డాక్టర్ గుమ్మడి రాఘవేంద్ర పాల్గొని విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్ట్ లను సందర్శించి వారికి అభినం దనలు తెలిపారు..ఈ కార్యక్ర మంలో షైన్ ఇండియా స్కూ ల్ చైర్మన్ తాళ్లూరి సృజన్ కుమార్, కరెస్పా ఒడెంట్ తాళ్లూరి ఉషారాణి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు...

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవగాహన

## – లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి

## – మండల స్పెషల్ ఆఫీసర్ ఎం. వి మధుసూదన్



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

పొన్నెకల్ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, అవగాహన కల్పించిన జిల్లా మరియు మండల ఆఫీసర్లు, ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో రవీందర్ మరియు మండల స్పెషల్ ఆఫీసర్ %వీఎ% మధుసూదన్ మాట్లాడుతూ, మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద నమోదైన పొన్నెకల్ పంచాయతీలో 59 మందికి ఇందిర ఇండ్లకు అర్హత కలిగి ఉన్నారని వారి అందరికీ మంజూరు పత్రాలు ఇవ్వటం జరిగిందని వీరందరూ వచ్చేనెల మార్చి 10 వరకు అందరూ ముగ్గులు పోసుకొని బేస్మెంట్ లెవెల్ వరకు కట్టుకోవాలని, అట్టివారికి లక్ష రూపాయలు వెంటనే ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, మిగతా రూపాయలు రూప్ లెవెల్ 1 లక్ష మరియు స్లాబ్ వేసిన తర్వాత 2 లక్షలు, మొత్తం పూర్తయిన తర్వాత 1 లక్ష దఫాల్గా ఇవ్వటం జరుగుతుందని, హౌసింగ్ ఇంజనీరింగ్ కొలతలకు తగ్గకు ండా లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకోవాలని, అలాగే డ్వాక్రా గ్రూప్ లో ఉన్న మహిళలకు ఒక లక్ష రూపాయలు లోను రూపంలో ఇవ్వటం జరుగుతుందని తెలిపారు ఈ సందర్భంగా పాల్గొన్న లబ్ధిదారులందరూ సంతోషం వ్యక్తపరిచి, రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపి అతి త్వరలోనే అందరం ఇండ్లు కట్టుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఎం. వి మధుసూదన్, ఎంపీడీవో రవీందర్, హౌసింగ్ డి. ఈ.,ఏ ఈ గ్రామ కార్యదర్శి వసంత, గ్రామ పెద్దలు లు గింజలనరసింహారెడ్డి, వల్లభనేని అశోక్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు

# బీరవల్లి బ్రదర్స్ సేవలు గ్రామానికి ఆదర్శనియం

## – దశ దిన కర్మకు 10 ,000 రూపాయలు వితరణ

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ ఫిబ్రవరి 22 :**



మండల పరిధి యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన కటుకూరి తిరుపమ్మ ఇటీవల మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే అందులో బాగంగా ఆమె దశ దిన ఖర్మ కు అదే గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త, బీరవల్లి శ్రీనివాసరావు కల్లూరు మాజీ యం పీ పీ సభ్యులు బీరవల్లి రఘు లు కలసి రూ,10000 వేల రూపాయలు గ్రామ ప్రజలు సమక్షంలో ఆర్థిక సహాయం గా వారి కుటుంబ సభ్యులకు అందజేశారు గ్రామ ప్రజలు బీరవల్లి బ్రదర్స్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో టీ వీ ఆర్ నరసింహారావు, బీరవల్లి కృష్ణ, సాతునూరి శ్రీనివాసరావు, కటుకూరి వెంకటేశ్వర్లు, బీరవల్లి వెంకటనారాయణ, వాడపల్లి లాలు, దామాల వెంకటేశ్వర్లు, బీరవల్లి మోహన్ రావు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గుర్తుతెలియని మృదేహానికి అన్నం సేవా ఫౌండేషన్ ఆద్వర్యంలో అంత్యక్రియలు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

రూరల్ పోలీస్ పరిధిలో ఎదలాపురం పెట్రోల్ బంకు క్రాస్ రోడ్ లో ఇటీవల గుర్తుతెలియని 30 సంవత్సరాల యువకుడు రోడ్డు ప్రమాదంలో మరణించగా అట్టి మృతదేహాన్ని పోలీసు వారి ఆధ్వర్యంలో ఖమ్మం సర్వజన ఆస్పత్రి మార్చురీలో భద్రపరచడం జరిగినది మృతదేహం దగ్గర ఎలాంటి ఆధారాలు లభించలేదు. కానీ మృతదేహం చాతి ఎడమవైపు చైతన్య అని తెలుగులో ఎడమ భుజం మీద టి.నారాయణ అని పచ్చబొట్లు పొడిచి ఉన్నవి.ఇప్పటివరకు ఈ మృతదేహం కొరకు ఎవరూ రానందున అనాధ శవంగా భావించి ఖమ్మం రూరల్ పోలీసు వారు వైద్యశాల సిబ్బంది సమాచారం మేరకు అన్నం ఫౌండేషన్ ఈ మృతదేహాన్ని పోలీసులు వైద్య సిబ్బంది సమక్షంలో మార్చురీ నుండి స్వాధీనం చేసుకొని తెల్ల వస్త్రంలో చుట్టి పూలు పూలదండలతో గౌరవించి బల్లేపల్లి లోని వైకుంఠధామానికి తరలించి అన్నం ఫౌండేషన్




ఆధ్వర్యలో దహన సంస్కారాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు డాక్టర్ కాపమురళీకృష్ణ

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**



నేటి బాలలే రేపటి పౌరులని డాక్టర్ కాప మురళీకృష్ణ అన్నారు వైరాలోని సుందరయ్య నగర్ లో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో మదన్మోహన్ రేపాల నల్గొండ వారి సౌజన్యంతో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో చిన్నారులకు ఆట వస్తువులు అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలు దేవుళ్ళతో సమానమని అన్నారు పిల్లలకు ఈ వయసు నుండే క్రమశిక్షణ తో కూడిన విద్యాబుద్ధులు నేర్పాలని సూచించారు అంగన్వాడి కేంద్రంలో పిల్లలకి అందిస్తున్న మెనూను అడిగి తెలుసుకున్నారు అంగన్వాడీ పిల్లలకు గత 15 సంవత్సరాలుగా చిన్నారులకు కావలసిన మౌలిక సదుపాయాలు మండలం లో అనేక కేంద్రాల్లో అందించామని వారికి కావలసిన డ్రస్సులు బెంచ్ లు బీరువాలు తదితర సామాగ్రిని అందించామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఐదో వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు లయన్స్ సభ్యులు ఏపూరి రాజారావు పులి కృష్ణార్జునరావ్ రంగా సత్యనారాయణ వై బుచ్చి రామారావు అంగనవాడి టీచర్ మట్టూరి శ్రీదేవి ఆయా రేణుక తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపూరి రాజారావు పెళ్లి వేడుకలు




**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీవీ9 ఛానల్ రిపోర్టర్ లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా సీనియర్ సభ్యులు ఏపూరి రాజారావు నర్మద దంపతుల పెళ్లిరోజు వేడుకలను సుందరయ్య నగర్ లో ఉన్న అంగనవాడి కేంద్రంలో చిన్నారుల మధ్య ఘనంగా జరుపుకున్నారు కేక్ కటింగ్ చేసి లయన్స్ సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు ఇటువంటి పెళ్లి రోజులు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మిఠాయిలు తినిపించి వివాహ వార్షికోత్సవ అభినందనలు తెలియజేశారు వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఏపూరి రాజారావు దంపతులు వేద పాఠశాలలో ఉన్న గోశాలకు 1500 రూపాయలు గ్రాస్ కోసం అందించారు ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ జిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు కోశాధికారి మరికంటి రాంగోపాల్ ఐదో వార్డ్ మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత సభ్యులు రంగా సత్యనారాయణ పులికృష్ణార్జునరావు వై బుచ్చి రామారావు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు

# క్యాన్సర్ వ్యాధిగ్రస్తునికి ఆర్థిక చేయుత:వీరంశెట్టి సీతారాములు




**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 1 వార్డుకు చెందిన దుగ్గిరాల బాలస్వామి కుమార్తె రాణి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలుసుకున్న వైరా పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు ఆధ్వర్యంలో ఆర్థిక చేయూతను అందించారు. అదేవిధంగా రాణి తో పాటు చదువుకున్న తన స్నేహితులు కూడా ఆర్థికంగా రాణీకి అండగా నిలిచారు. వీరం శెట్టి సీతారాములు ఆధ్వర్యంలో రాణిని కలిసి ఆమె వైద్య ఖర్చులు నిమిత్తం ఆర్థికంగా చేయుతను అందించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధితో రాణీ బాధపడుతున్న విషయాన్ని తెలిసిన వెంటనే ఎంతో బాధ అనిపించిందని ఆమెకు ఆర్థికంగా చేయూతను అందించాలని ఉద్దేశంతో వారి ఇంటికి వచ్చి వైద్య ఖర్చులకోసం ఆర్థికంగా చేయూతను అందించడం జరిగిందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఆమెకు అన్ని విధాలుగా అండగా ఉంటామని సీతారాములు తెలిపాడు., ఈ కార్యక్రమంలో ఎలీషా, జాకోబ్, బుడిగి వెంకన్న , వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, శ్రీకాంత్ ,నవీన్, నాగరాజు, బుజ్జి , మహేష్,అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయుడుకు ఘన సన్మానం

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని వివిధ పాఠశాలలో 27 ఏళ్ల గా ఉపాధ్యాయుడు గా, ప్రధానోపాధ్యాయుడు గా పని చేసి బదిలీ పై వెంకటగిరి వెళ్లిన పెద్ది జగన్నాధం ను ఘనంగా సన్మానించారు.శనివారం జరిగిన సన్మాన సభకార్యక్రమంలో పలువురు ప్రసంగించారు. మండల విద్యాశాఖ కు పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా పని చేశారని ప్రసంశించారు.క్లాంపెక్స్ అసిస్టెంట్ సెక్రటరీగా, మండల రిసోర్స్ సభ్యుడు గా అసెంబ్లీ,పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికలలో టీవోటీ గా పని చేసి ప్రతిభచూపారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బీ.చలపతిరావు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రత్నకుమారి,వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు టి.గోవిందరావు,సురేష్, బీ.శ్రీనివాస్,కోటేశ్వరరావు, భవాని,కరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# సురేష్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





మండలం లోని మోటాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఏలూరి సురేష్ ఇటీవల అనారోగ్యంతో భాధపడు తున్నారు. ఆయన ను శనివారం పలువురు పరామర్శిం చారు. ఆరోగ్య యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఆయన ను పరామర్శించిన వారిలో కాంగ్రెస్ జిల్లా నాయకులు నెల్లూరి భద్రయ్య, మోటాపురం సోసైటీ మాజీ డైరెక్టర్ కాంగ్రెస్ పాలేరు డివిజన్ నాయకులు రావెళ్ల కృష్ణారావు,బెల్లం శ్రీనివాసరావు,చావా కృష్ణమూర్తి, బెల్లం కృష్ణమూర్తి,చావా కోటయ్య,భూక్యా లక్ష్మణ్, గుగులోత్ చంటి, సాహిత్, చావా పుల్లయ్య,నంబూరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మందిర వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**





ఈనెల 24వ తేదీ నుండి హరే రామ నామ సంకీర్తన సప్తహం, హరే రామ నామ భగవన్నామాన్ని సంకీర్తనల రూపంలో విశ్వ వ్యాప్తం చేసిన మహనీయుడు శ్రీ అవధూతేంద్ర సరస్వతి స్వామి వారి శృతి మందిర వార్షికోత్సవాలు ఈనెల 24వ తేదీ నుండి నిర్వహిస్తున్నట్లు భక్త మండల అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ తెలిపారు ఈ సందర్భంగా కామేపల్లి లోని మందిరంలో 24 నుండి మార్చి మూడో తేదీ వరకు అఖండ హరే రామ నామ సంకీర్తన సప్తహాలు జరుగుతాయని అదేవిధంగా హనుమాన్ చాలీసా పారాయణం నగర సంకీర్తన మహాత్ముల దివ్య ఉపన్యాసాలు జరుగుతాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# నర్సరీ, ఈజీఎస్ పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్ ):**
నర్సరీలు, ఈజిఎస్ పనుల నిర్వహణ తదితర అంశా లపై పంచాయతీ కార్యద ర్శులకు, ఈజీఎస్ సిబ్బందికి శనివారం స్థానిక ఈజిఎస్ కార్యాలయంలో మండల అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించారు. పనులకు హాజరైన కూలీలకు వడదెబ్బ, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన, తగు సదుపాయాలు కల్పించుట వంటి అంశాలను చర్చించారు. శానిటేషన్ పనుల నిర్వహణ, వేసవిలో అన్ని గ్రామ పంచాయతీలలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు ప్రణాళికలు, స్వచ్ఛమైన నీటి సరఫరా మొదలగు విషయాలపై చర్చించి పంచాయతీ కార్యదర్శులకు, ఈజీఎస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపీడీవో ఆర్ రమాదేవి, ఎంపీఓ వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, ఆర్డబ్ల్యూఎస్ డీఈఈ వై శ్రీనివాసరావు, ఏపీవో కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సహకార సభ్యులు వశ్య మృతి

**కారేపల్లి :సూర్యమేజర్ న్యూస్:**



దుబ్బతండా గిరిజన మత్స్యశాఖ సహకార సభ్యులు మేకలతండాకు చెందిన భూక్యా వశ్య(63)శనివారం మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న వశ్య పరిస్థితి విషమించి మృతి చెందాడు. గిరిజన మత్స్యసహకార సంఘం ఏర్పాటులో కీలక భూమిక పోషించిన వశ్యా 2011లో సహకార సంఘాన్ని ఏర్పాటు చేసి ఆ సంఘం ఆధ్వర్యంలో చెరువులలో చేపల పెంపకంను నిర్వహించి ఎందరికో ఆదాయవనరులు కల్పించారు. వశ్యా మృతికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు నివాళ్లు అర్పించారు.

# ఏఐసీఎస్ క్రికెట్ జట్టు ఎంపికైన కార్యదర్శి తిలక్

**కారేపల్లి :సూర్యమేజర్ న్యూస్:**



ఆల్ ఇండియా సివిల్ సర్వీస్ క్రికెట్ జట్టుకు ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం సూర్యతండ చెందిన పంచాయతీ కార్యదర్శి భూక్యా తిలక్ కిషోర్ ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన ఉద్యోగుల సంఘం క్రికెట్ పోటీలలో కార్యదర్శి తిలక్ కిషోర్ జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రికెట్ పోటీలలో అత్యున్నత ప్రతిభ కనబరిచారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ విభాగాలలో జట్టుకి అండగా నిలిచి గెలుపులో కీలకపాత్ర పోషించారు. తిలక్కిషోర్ ప్రతిభను గురించి రాష్ట్ర తరుపున అల్ఇండియా సివిల్ సర్వీస్ క్రికెట్ పోటీలలో పాల్గనున్నారు. ఖమ్మం జిల్లా నుండి తిలక్ కిషోర్ ఒక్కరే ఎంపిక అయ్యారు. మార్చి 14 నుండి 26 వరకు ఢిల్లీలో జరగబోయే పోటీలలో తిలక్ కిషోర్ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారు. క్రికెట్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో ఎంపికైన తిలక్కిషోర్ను సహచర ఉద్యోగులు, ఉన్నతాధికారులు అభినందించారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు

## -రాష్ట్ర,జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో నిరంతర పర్యవేక్షణ

## -లింగాల క్రాస్ రోడ్డు చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**





ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అధికారులను ఆదేశించారు. కామేపల్లి మండలం లింగాల క్రాస్ రోడ్డు చెక్ పోస్ట్ ను పోలీస్ కమిషనర్ శనివారం సందర్శించి తనిఖీ చేశారు. నిబంధనలు విరుద్ధంగా జరిగే ఇసుక అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ద్వారా నిరంతరం పర్యవేక్షణ ఉంచాలన్నారు. వాగులు, నది పరివాహక ఇసుక తవ్వకాల ప్రాంతాలను గుర్తించి నిఘా పెంచాలని సూచించారు. ఇసుక అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా వెంటనే చట్ట ప్రకారం జరిమానాలు విధించడం, కేసులు నమోదు చేయడం, వాహనాలను జప్తు చేయాలన్నారు. అధికారుల సమన్వ యంతో ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం నిఘా పెట్టి పూర్తిస్థాయిలో నిర్మూలించాలని సూచించారు. జీరో బిల్లులు, డబుల్ ట్రిప్, అదనపు లోడ్, నకిలీ బిల్లులు, తప్పుడు వాహనంలో రవాణా, తప్పుడు గమ్యం స్ధానం, అలాంటి ఉల్లంఘన మరియు అక్రమాలపై కేసులు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయికుమార్ సిబ్బంది పాల్గొన్నారు

# వైరాలోసంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

## ముఖ్య అతిథిగా మాలోత్ రాందాస్ నాయక్: పువ్వాళ్ళ దుర్గాప్రసాద్


**వైరా సూర్యమేజర్ న్యూస్:**



వైరా మున్సిపాలిటీ 20వ వార్డు నందు సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 286 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కి బంజారా నాయకులు, కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికి తండాలో ఉన్నటువంటి బొడ్డురాయి. ఊరేగింపుగా వెళ్లి కొబ్బరికాయ కొట్టి ఆంజనేయస్వామి ఆలయం ప్రత్యేకపూజలు నిర్వహించి ఈ వారి ఆశీసులు తీసుకొని భోగ్ బండార్ కార్యక్రమంలో నాయకులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి బంజారాలు సన్మార్గంలో నడుచుకోవాలని అనేక బోధనలు చేసి వారి మనుగడ ఎలా సాగించాలో తెలియపరిచిన గొప్ప ఆధ్యాత్మిక వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్ గారని సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ గారి 286 జయంతి ఉత్సవాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి పల్లెలో నిర్వహించాలని తీసుకున్న నిర్ణయానికి చాలా సంతోషంగా ఉండాలని బంజారా ఐక్యలతో ఉండే సేవాలాల్ గారికి మార్గంలో నడుచుకోవాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు మీడియా ప్రతినిధులు బంజారా నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, సూతకాని జైపాల్,తేజవత్ నాగేశ్వరరావు, బాలమ్మ, గుగులోత్ లక్ష్మీ బాయి, సిపిఎం పార్టీ నాయకులు భూక్యా వీరభద్రం, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, పాలేటి నరసింహారావు, బీడికే రత్నం, పణితి శ్రీను, ధర్నా రాజశేఖర్, పల్లపు కొండలు, బత్తుల గీత, శ్రీను, ధీరావత్ వెంకటేశ్వర్లు, గుగులోత్ రాము, వాంకూడోత్ భిక్య, సక్కుబాయి, గుడిపూడి సురేష్, షేక్ పండు, గుగులోత్ దుర్గ, తేజవత్ రవి, తేజవత్ రాము, అది ఆనందరావు, గుగులోత్ రాము (తాపీ మెస్త్రో), షేక్ అనిఫ్, కర్నాటి హనుమంతరావు, మురళి, షేక్ చిచ్చి జానీ, గడసందుల దర్గయ్య, హనుమా, లక్ష్మణ్ నాయక్, గుగులోత్ ఉపేందర్, షేక్ ఆన్సర్, తేజవత్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో మౌలానా అబ్దుల్ కలాంఆజాద్ 67వ వర్ధంతి వేడుకలు

**వైరాసూర్యమేజర్ న్యూస్:**



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు స్వాతంత్ర్య సమరయోధుడు తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న దివంగత మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 67 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరై మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సమరముఖ్య నాయకులలో ఒకడు. అతను ప్రఖ్యాత పండితుడు, కవి. అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావిణ్యుడు. భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసాడు. గాంధీజీ ఇతడిని భారత ప్లాటో అని, గాంధీ , నెహ్రూ ఇతడిని మౌలానా, మీర్–ఎ–కారవాన్ అని పిలిచేవాడు. మౌలానా తపాలా స్టాంప్ భారత ప్రభుత్వం మరణానంతరం (1888–1958) 1992లో అతనికి భారతరత్న ఇచ్చి గౌరవించింది. ఇతడి జన్మదినం నవంబరు 11 ను జాతీయ విద్యా దినోత్సవం గా జరుపుకుంటారు వారి సేవలనుకొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరు సీతారాములు, బొర్రా రాజశేఖర్, కట్ల రంగారావు, సూరంపల్లి రామరావు, సూతకాని జైపాల్, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, పాలేటి నరసింహారావు, గొల్లపూడి కృష్ణారావు, బీడీకే రత్నం, పల్లపు కొండలు, పణితి శ్రీను, చప్పిడి వెంకటేశ్వరరావు, బత్తుల గీత–శ్రీను, ధర్నా రాజశేఖర్, వీరంశెట్టి సీతారాములు, కొల్లి రమేష్, జవ్వాజి నాగరాజు, ఆది ఆనందరావు, తోటకూర గోపి, ఖమ్మం మీరా, మెరుగు వెంకటి గరిడేపల్లి వెంకటేశ్వర్లు, బండి వెంకటేశ్వర్లు, షేక్ చిచ్చ జాన్, షేక్ ఆన్సర్, కట్ల సాయి, ధరావత్ శంకర్ నాయక్, ధీరావత్ వెంకటేశ్వర్లు, హనుమా, లక్ష్మణ్ నాయక్,పోనేం భాస్కర్, మూడుముంతల శ్రీను, మూడుముంతల సైదులు, సంపసాల శ్రీను, మల్లెబోయిన సైదులు, తదితరులు పాల్గొన్నారు.